



# విజయభాను






విశాఖపట్నం, ఆదివారం 18-08-2019 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 42 సంచిక : 295 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పొరుగుదేశాలకు పెద్దపీట

- భారత జెండాలతో ఘనస్వాగతం
- భూటాన్ ఆతిథ్యం మనసుకు హత్తుకుంది
- భారత ప్రధాని నరేంద్ర మోదీ



పారో : రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం భూటాన్ చేరుకున్నారు. ఉదయం పారో విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి ఆ దేశ ప్రధాని లొటాయ్ షెరింగ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం భూటాన్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి.

పారో ఎయిర్‌పోర్టు నుంచి మోదీ.. భూటాన్ రాజధాని థింపునకు బయల్దేరారు. ఆయన వెళుతున్న మార్గంలో తరువాయి 2లో..

## ఏపీలో ఇప్మా పెట్టుబడులకు హార్థిక సుస్వాగతం

- భూములు, కరెంటు, నీరు సమకూర్చిపెడతాం
- ఇరుగుపొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాలు
- అభివృద్ధికి కేంద్ర సాయం ఉంది
- బిజినెస్ కౌన్సిల్ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు
- భారత రాయబారి నివాసంలో జగన్‌కు విందు
- 22న తిరిగి రానున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



డల్లాస్ : ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ మానిటరింగ్ అథారిటీ (ఇప్మా) పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడిదారులకు చేదోడు వాదోడుగా ఉంటుందన్నారు. ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమెరికా పర్యటనలో బిజీ, బిజీగా ఉన్నారు వాషింగ్టన్ చేరుకున్న సీఎంకు ఎన్ఆర్ఐలు, వైసీపీ అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారత రాయబార తరువాయి 2లో..

## అత్యంత విషమంగా జైట్లీ ఆరోగ్యం



దిల్లీ: కేంద్ర మాజీ మంత్రి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత అరుణ్ జైట్లీ ఆరోగ్యం మరింత క్షీణించింది. ప్రస్తుతం ఆయనను లైఫ్ సపోర్ట్‌పై ఉంచినట్లు దిల్లీ ఎయిమ్స్ వైద్యులు శనివారం తెలిపారు. ఆయనకు ఈసీఎంఓ(ఎక్స్‌ట్రా కార్పోరియల్ మెంబ్రాన్ ఆక్సిజనేషన్)ను అమర్చినట్లు తెలిపారు. శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో తరువాయి 2లో..

## ముంచెత్తిన కృష్ణమ్మ.. ఆందోళనలో బాధితులు

- నీట మునిగిన 278 ఇళ్లు
- 41 పునరావాస కేంద్రాలు, 32 మెడికల్ క్యాంపులు
- బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక
- ముంపు ప్రాంతాల్లో గవర్నర్ ఏరియల్ సర్వే



విజయవాడ: కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాలను శనివారం గవర్నర్ బిస్వభూషన్ హరిచందన్ ఏరియల్ సర్వే ద్వారా పర్యవేక్షించారు. క ృష్ణా నదిలో వరద ప్రవాహం, నీట మునిగిన లంక గ్రామాలను పరిశీలించారు. వరద నివారణ చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. వరద పోటెత్తడంతో అధికారులు ఇప్పటికే హై అలర్ట్ ప్రకటించారు. వరద నేపథ్యంలో రెండు జిల్లాల్లోనూ సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎగువ నుంచి వస్తున్న వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అధికారులు ముందుజాగ్రత్తగా సహాయక చర్యలు చేపడుతున్నారు. వరద ముంపు ప్రాంతాల్లో మంత్రులు పర్యటించి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. క ృష్ణా జిల్లాలో 12 మంది గ్రామాలు నీట మునగడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు జిల్లాల్లోనూ ఫైర్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బ ృందాలుగా ఏర్పడి బోట్ల ద్వారా సాయాన్ని అందిస్తున్నారు. వరద ముంపు ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలతో పాటు మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేశారు.

కృష్ణా నదికి వరద ప్రవాహం పోటెత్తుతోంది. ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు వస్తున్న వరదతో కృష్ణా పరీవాహక ప్రాంతంలోని చాలా తరువాయి 2లో..



## పోలవరం రివర్స్ టెండర్ నోటిఫికేషన్ జారీ

అమరావతి: పోలవరం ప్రాజెక్ట్ రివర్స్ టెండరింగ్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది.


మొత్తం రూ.4987.5 కోట్ల వ్యయంతో రివర్స్ టెండరింగ్‌కు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నెల 19వ తేదీ నుంచి బిడ్లను స్వీకరిం చనుంది. వచ్చే నెల 19 వరకూ బిడ్ దాఖలుకు తుది గడువు.

టీడీపీ హయాంలో ఇంజనీరింగ్ పనుల్లో జరిగిన అక్రమాలను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పోలవరం పనులపై విచారించిన నిపుణుల కమిటీ రూ.3,128.31 కోట్ల మేర అవినీతి జరిగినట్లుగా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో నిపుణుల కమిటీ సిఫార్సు మేరకు రివర్స్ టెండరింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.

పోలవరం ప్రాజెక్ట్‌లో హెడ్స్ వర్క్ మిగిలిన పనులకు 1,887.5 కోట్ల రూపాయలకు, హైడెల్ ప్రాజక్ట్ 3,100 కోట్ల రూపాయలకు కలిపి నోటిఫికేషన్ విడుదలైంది.

## బాబూ, జగన్ 'వరద' రాజకీయాలు ఆపండి.. ప్రజలను కాపాడండి

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్



అమరావతి : కరకట్టపై నిర్మాణాలకు సంబంధించి ఏపీలో జరుగుతున్న రాజకీయాలపై జనసేన అధినేత పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రోన్ రాజకీయాలు ఆపి, ప్రజలకు సాయపడాలని అధికార, ప్రతిపక్షానికి హితవు పలికారు.

రాజకీయాలు, కక్ష సాధింపులు పక్కన పెట్టి వరదల్లో చిక్కుకున్న ప్రజలను ఆదుకోవాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. డ్రోన్ రాజకీయాలను ఆపేయాలని అధికార, ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి వ్యాఖ్యానిం చారు. మాజీ ముఖ్యమంత్రి ఇంటిని ముంచేస్తారా అని ప్రతిపక్షం, మునిగిందా లేదా అని చూసేందుకు ఆసక్తి కనబరుస్తూ అధికార పక్షం అనవసర రాజకీయాలు చేస్తున్నారని.. బాధల్లో ఉన్న ప్రజలను వరద నీటికి వదిలేశారని పవన్ మండిపడ్డారు. రాజకీయాలు, కక్ష సాధింపులు ఏవైనా ఉంటే తర్వాత చూసుకోవాలని హితవు పలికారు. ఈ మేరకు శనివారం జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

కృష్ణా నది వరద కారణంగా లోతట్టు ప్రాంతాలు మునిగిపోయి ప్రజలు అగచాట్లు పడుతుంటే.. వారికి సహాయం చేయాల్సింది పోయి మంత్రులు, తరువాయి 2లో..

## ఏపీలో బలోపేతం చేస్తాం

- సీఎం పాలన పట్ల ప్రజలు విముఖతతో ఉన్నారు
- 'వరద బాధితుల్ని పట్టించుకోరా'
- రివర్స్ టెండరింగ్ నిర్ణయంపై విమర్శలు
- ఇసుక పాలసీ విషయంలో టార్గెట్ చేస్తున్నారు
- బీజేపీ ఎంపీ సుజనా చౌదరి



విశాఖ సిటీః భారతదేశమంతా భారతీయ జనతా పార్టీ పతాక రెపరెపలు కొనసాగుతున్నాయని అన్నారు. ఏపీలో కూడా భాజపా బలోపేతానికి అనుకూల పరిస్థితులు వీక్షిస్తున్నాయని కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ సుజనా చౌదరి అన్నారు. శనివారం విశాఖ చేరుకున్న యంపీ సుజనకు భాజపా నేతలు ఘనంగా స్వాగత సుమాంజలి పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ సుజనా చౌదరి మాట్లాడుతూ ఏపీలో పార్టీ బలోపేతానికి తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరు పట్ల ప్రజలు విముఖత చూపిస్తున్నారని, జగన్ పరిపాలనా విధానంతో తరువాయి 2లో..






## ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారు



దిల్లీ: జమ్మూకశ్మీర్ పీసీసీ అధ్యక్షుడు గులాం అహ్మద్ మిర్, అధికార ప్రతినిధి రవీందర్ శర్మని పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఖండించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. జమ్మూకశ్మీర్ పీసీసీ చీఫ్ గులామ్ అహ్మద్ మిర్, అధికార ప్రతినిధి రవీందర్ శర్మను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఓ జాతీయ పార్టీపై ఇలాంటి అప్రజాస్వామిక చర్యలతో ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థపైనే దెబ్బకొడుతోంది. ఇలాంటి అనాలోచిత పనుల నుంచి ఎప్పుడు బయటికొస్తారు? అని రాహుల్ ట్విటర్ వేదికగా మండిపడ్డారు.

శనివారం ఆంక్షల్ని సడలించనున్నామని జమ్మూకశ్మీర్ రాష్ట్ర అధికారులు ప్రకటించిన తరువాయి 2లో..

## ప్రతిష్టాత్మక అవార్డుకు రవీంద్ర జడేజా నామినేట్



న్యూఢిల్లీ : భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను అర్జున అవార్డుకు సెలక్షన్ కమిటీ నామినేట్ చేసింది. 2019 వరల్డ్ కప్ సెమీఫైనల్‌లో భారత్ ఓడిపోయినా, రవీంద్ర జడేజా ఆల్‌రౌండ్‌షోతో అందరి మనస్సులు గెలుచుకున్న విషంయం తెలిసిందే. హేమాహేమీలు వెనుదిరిగినా తన బ్యాటింగ్ నైపుణ్యంతో ప్రత్యర్థులకు చుక్కలు చూపించాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 59 బంతుల్లో 77 పరుగులు, రెండు వికెట్లు పడగొట్టి అందరిని ఆశ్చర్యపరిచాడు. కానీ ఆఖర్లో జడేజా, ధోనీ ఔటవ్వడంతో ప్రపంచకప్ నుంచి టీమిండియా నిష్క్రమించిన విషయం విదితమే. భారత్ తరఫున జడేజా 156 వన్డేలు, 41 టెస్టులు, 42 టీ20లు ఆడాడు. జస్టిస్ (రిటైర్డ్) ముకుందకమ్ శర్మ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ జడేజాతో పాటు మరో 19 మంది క్రీడాకారులను అర్జున అవార్డుకు నామినేట్ చేసింది.

మొదటి పేజీ తరువాయి

# పొరుగు దేశాలకు పెద్దపీట



స్థానిక ప్రజలు భారతీయ, భూటాన్ జెండాలు పట్టుకుని మోదీకి ఘన స్వాగతం పలికారు. ఇందుకు సంబంధించిన వీడియోను భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ ట్విటర్‌లో షేర్ చేశారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ భూటాన్‌లో పర్యటించడం ఇది రెండోసారి కాగా.. మోదీ 2.0లో ఇదే తొలిసారి. రెండు రోజుల పాటు ఈ పర్యటన సాగనుంది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసే దిశగా భూటాన్ నేతలతో మోదీ చర్చలు జరపనున్నారు. ప్రతిష్ఠాత్మక రాయల్ యూనివర్శిటీలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో మోదీ ఓ ట్వీట్‌లో హర్షం వ్యక్తం చేశారు. "ముఖ్యమైన పర్యటన ప్రారంభిస్తూ విమానాశ్రయానికి వచ్చి, నాకు స్వాగతం పలికిన భూటాన్ పీఎం డాక్టర్ త్షేరింగ్‌కు చాలా చాలా ధన్యవాదాలు. ఆయన చూపిన ఆదరణ మనసుకు హత్తుకుంది" అని పేర్కొన్నారు.

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ ఇచ్చిన ట్వీట్‌లో భారత దేశం, భూటాన్ మధ్య చారిత్రక అనుబంధం ఉందని పేర్కొన్నారు. ఈ సంబంధాలు మరింత బలోపేతమయ్యేందుకు ప్రధాని మోదీ పర్యటన దోహదపడుతుందన్నారు. భూటాన్‌లో చాలా మంది నేతలతో మోదీ చర్చలు జరుపుతారని పేర్కొన్నారు. భారత దేశం అనుసరిస్తున్న 'పొరుగు దేశాలకు పెద్దపీట' విధానంలో భూటాన్ ప్రధాన స్థానంలో ఉందని తెలిపారు.


# ఏపీలో ఇష్మా పెట్టుబడులకు హార్థిక సుస్వాగతం

కార్యాలయ సీనియర్ అధికారులు అరుణీశ్ చావ్లా (ఐఏఎస్), నీల్‌కాంత్ అవ్హద్ (ఐఏఎస్)లు జగన్‌ను కలిసి ఆహ్వానించారు. అనంతరం భారత రాయబారి హర్షవర్ధన్ ష్రింగ్లా ఆహ్వానం మేరకు విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన భూములు, కరెంటు, నీరు సమకూర్చిపెడతామన్నారు. ఏ రాష్ట్రానికైనా కేంద్ర ప్రభుత్వ సహాయం అవసరమేనని.. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో మంచి సంబంధాలున్నాయని చెప్పారు. పరిశ్రమలకు పెట్టాలనుకునేవారికి రెడ్‌టేపిజం అడ్డంకులు తమ ప్రభుత్వంలో ఉండబోవని సీఎం స్పష్టంచేశారు. తమ రాష్ట్రంలో ఎవరైనా పరిశ్రమలు పెట్టాలనుకుంటే కేవలం ఒకే ఒక్క దరఖాస్తు నింపితే సరిపోతుందన్నారు. తన కార్యాలయమే దగ్గరుండి అన్ని పనులూ చేస్తుందని చెప్పారు.

అమెరికా విదేశాంగ శాఖ దక్షిణాసియా వ్యవహారాల ఉన్నతాధికారులతో జగన్ సమావేశమయ్యారు. వాషింగ్టన్‌లో యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక సమావేశానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. అక్కడ భారత రాయబారి హర్షవర్ధన్ ష్రింగ్లాతో సీఎం సమావేశమై ముఖాముఖి చర్చలు జరిపారు. యూస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ రౌండ్‌టేబుల్ సమావేశంలో జగన్ ప్రసంగించారు.

అలాగే జగన్.. యూఎస్ క్యాన్సులేట్ జనరల్ జోయల్ రిచర్డ్, బ్యూరో ఆఫ్ సౌత్ అండ్ సెంట్రల్ ఏషియన్ ఎఫైర్స్ డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ థామస్‌లతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

ముఖ్యమంత్రి జగన్ ఆగస్టు 17న డల్లాస్ చేరుకుంటారు. అక్కడి కే బెయిలీ హచిన్సన్ కన్వెన్షన్ సెంటర్లో సాయంత్రం 6 గంటలకు (భారత కాలమానం ప్రకారం ఆగస్టు 18 ఉదయం 4:30 గంటలకు) జరిగే సభకు హాజరవుతారు. నార్త్ అమెరికాలో తెలుగు వాళ్లను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆగస్టు 18న మళ్లీ వాషింగ్టన్ చేరుకొని.. వ్యాపార సంస్థల ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. ఆగస్టు 19, 20, 21న తన వ్యక్తిగత పనులతో ముఖ్యమంత్రి బిజీగా గడపనున్నారు. ఆగస్టు 22న మధ్యాహ్నం షికాగోలో మరికొన్ని సంస్థల ప్రతినిధులను కలుస్తారు.. తర్వాత అదే రోజు రాత్రి 8:30 గంటలకు అమెరికా నుంచి రాష్ట్రానికి తిరిగి బయల్దేరతారు.



## సీఎం జగన్‌కు భారత రాయబారి ప్రశంసలు

ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అమెరికాలోని భారత రాయబారి హర్షవర్ధన్ విందు ఇచ్చారు. భారత రాయబార కార్యాలయ సీనియర్ అధికారులు, 60 మందికిపైగా సీనియర్ అధికారులు, వ్యాపార, వాణిజ్యవేత్తలు ఈ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్ నాయకత్వాన్ని భారత రాయబారి హర్షవర్ధన్ ప్రశంసించారు. సీఎం జగన్ సంకల్పం, స్థిరత్వం, పారదర్శక విధానాలు ఏపీని వ్యూహాత్మక మార్గంవైపు నడిపిస్తున్నాయని, పెట్టుబడులను ఆకర్షిస్తాయని ఆయన అన్నారు. రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి అమెరికాలో భారత్ అధికారులు గట్టి పునాదులు వేశారని సీఎం జగన్ ప్రశంసించారు. రాష్ట్రంలో వ్యాపారాలకు, పెట్టుబడులకు కొత్త అవకాశాలున్నాయని వివరించారు. ఇవి ఏపీ, అమెరికాల మధ్య సంబంధాలను మరింత పెంచడమే కాకుండా, వ్యాపార, వాణిజ్య, ఇంధన రంగంలో సహకారం, సాంస్కృతిక రంగాల్లో పరస్పరం భాగస్వామ్యాలకు దారితీస్తుందని ఆకాంక్షించారు. కావాల్సినంత మానవనరులు రాష్ట్రంలో సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.

# ఆవర్తన పట్టిక వేయడంలో చోడవరం విద్యార్థికి ప్రపంచ రికార్డు

## ధృవీకరించిన గిన్నీస్ బుక్ రికార్డు అధికారులు



చోడవరం: పట్టణంలోని ఏడమ్స్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్ధి ప్రపంచ రికార్డు సృష్టించాడు.పాడేరు మండలం, జి.మాడుగులకు చెందిన కేత మాధవరావు, కనకవెళ్ళి దంపతులు చోడవరంలో తేజాను ఏడమ్స్ స్కూల్‌లో చదివిస్తున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో తేజ రసాయన శాస్త్రంలో ఆవర్తన పట్టికను ఒక క్రమంలో కేవలం ఒక నిమిషం 5 సెకన్లలో వేసి రికార్డు సృష్టించాడు.

శనివారం ఏడమ్స్ స్కూల్ వద్ద ప్రపంచ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త, రంగారావు, పలువురు అధికారులు, ప్రముఖుల సమక్షంలో ఆవర్తన పట్టికను ఓ క్రమంలో అతి తక్కువ సమయంలో వేసి ఈ రికార్డు నెలకొల్పాడు. ఈ సందర్భంగా గిన్నీస్ బుక్ రికార్డు నిర్వాహకులు ధృవీకరణ పత్రం అందచేసి అభినందించారు. కాగా గతంలో ఈ రికార్డును ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తరుణ్ అగర్వాల్ అనే యువకుడు1 నిమిషం, 29 సెకెన్లలో ఈ ఘనత సాధించగా, తేజా వారి కన్నా తక్కువ సమయంలో ఆవర్తన పట్టికను వేసి గిన్నీస్ రికార్డు సాధించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి.టీమ్ ఛైర్మన్ వి.ఎస్.వీరేంద్రబాబు, చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బిర్లంగి, ఆర్క్ ప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ ఆడమ్స్ వెంకటరావు, దేముడు మాష్టారు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తేజాను అతని తల్లిదండ్రులను అభినందించారు.







# సోలాపురమ్మ వారి హుండీ చోరీ

చోడవరం: మండలంలోని గాంధీ గ్రామ పంచాయతీ సిటిజన్ కోలనీలో గల సోలాపురి అమ్మవారి ఆలయంలో హుండీ శుక్రవారం అర్ధరాత్రి ఛోరీకి గురైంది. ఇక్కడి ఆలయంలో ప్రతి ఏడాది దశరా ఉత్సవాల సమయంలో హుండీని తెరుస్తూంటారు. అయితే దశరా సమీపిస్తున్న సమయంలోనే ఆలయానికి చెందిన రెండు హుండీలు ఛోరీకి గురి అయ్యాయి. పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంఎస్‌ఎంఈలతోనే అధిక ఉద్యోగాలు: గడ్కరీ



నాగ్‌పూర్: దేశంలో ఉద్యోగాల్ని సృష్టించడంలో ఎంఎస్ఎంఈ(సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలు)లు కీలక పాత్ర పోషిస్తున్నాయని కేంద్ర రోడ్డు రవాణా, చిన్నతరహా పరిశ్రమల మంత్రి నితిన్ గడ్కరీ శనివారం తెలిపారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన లఘు ఉద్యోగ భారతి రాష్ట్రీయ అధివేషణ్ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. దేశంలో దాదాపు ఆరు కోట్ల ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. వీటి ద్వారా ఈరంగంలో ఇప్పటివరకు 11.5కోట్ల మంది ఉపాధి పొందుతున్నారు. ఇంకా 5 కోట్ల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రధాని నరేంద్రమోదీ ఏర్పరచిన లక్ష్యం ప్రకారం దేశంలో 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎంఎస్ఎంఈల ద్వారా జీడీపీ 29 శాతం వృద్ధి చెందింది. వీటి ద్వారా 40 శాతం ఎగుమతులు జరుగుతున్నాయి. మనం ఇంకా ఎగుమతులు, దిగుమతుల శాతాన్ని పెంచుకోవాలి. ఉద్యోగ అవకాశాల్ని పెంచేందుకు ఎక్కువ పెట్టుబడులు ఈ రంగంలోనే పెడుతున్నాం. మహాత్మాగాంధీ కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం మంది నివసిస్తుండగా ప్రస్తుతం అది 65 శాతంగా ఉంది. అందుకే మేము గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ, చేనేత, హస్తకళ పరిశ్రమలను ప్రోత్సహించేలా దృష్టి సాధించనున్నాం అని తెలిపారు.

## అత్యంత విషమంగా జైట్లీ ఆరోగ్యం

వీటిని అమర్చారు. కిడ్నీలు, గుండె పనితీరు మందగించినప్పుడు ఈసీఎంఓను ఉపయోగిస్తారు. కేంద్ర మంత్రి హర్షవర్ధన్, కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వి ఎయిమ్స్‌కు చేరుకుని జైట్లీ ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. జైట్లీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శుక్రవారం ఆసుపత్రిని సందర్శించిన విషయం తెలిసిందే. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్, సహాయమంత్రి అశ్విని చౌబేలు రాష్ట్రపతి వెంట ఉన్నారు. ఈనెల 9న అస్వస్థతకు గురికావడంతో జైట్లీని ఎయిమ్స్‌కు తరలించారు. నలుగురు వైద్యుల బృందం ఆయనకు చికిత్స అందిస్తోంది. ఎప్పటికప్పుడు ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు తెలియజేస్తున్నారు.

## ముంచెత్తిన కృష్ణమ్మ.. ఆందోళనలో బాధితులు

కాలనీలు నీట మునిగాయి. తారకరామనగర్, భూపేష్‌గుప్తానగర్, గీతానగర్‌లో ఇంటిపైకప్పులను తాకే స్థాయిలో నీరు ప్రవహిస్తోంది. కృష్ణలంకలో కొన్ని కుటుంబాలు కట్టుబట్టలతో జాగారం చేస్తున్నాయి. మూడు రోజులుగా వరద చుట్టుముట్టడంతో జనం బయటకు రాలేకపోతున్నారు.

మరో రెండు రోజులు వరద కొనసాగే అవకాశముందన్న అంచనాతో స్థానికులు మరింత ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లా కంచికర్ల మండలంలోని నది పరీవాహక గ్రామాల్లో వరద ఉద్ధృతి మరింత పెరిగింది. దీంతో వేల ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. మరోవైపు చెవిటికల్లులోని కృష్ణానది వరద నీటిలో గల్లంతైన బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**నీట మునిగిన 278 ఇళ్లు**

కృష్ణా జిల్లా మోపిదేవి మండలాన్ని వరద నీరు చుట్టుముట్టింది. కొక్కిలిగడ్డ హరిజనవాడలో 278 ఇళ్లు నీటమునిగిపోయాయి. బొబ్బర్లంకలో నివాస గృహాలు నీటమునిగాయి. అయినప్పటికీ పునరావాస కేంద్రాలకు వెళ్లకుండా ప్రజలు ఎత్తైన డాబాల మీదకు చేరుకున్నారు. ఎడ్లలంక గ్రామాన్ని కూడా కృష్ణ వరద ముంచెత్తింది. కరకట్టకు లోపల ఉన్న గ్రామాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. పులిగడ్డ శివారు పల్లెపాలెం, రేగుల్లంక, దక్షిణ చిరువోలు లంక గ్రామాలు జలదిగ్భందమయ్యాయి.

**నదిలో చిక్కుకున్న ఐదుగురు**

కృష్ణా జిల్లా నది మధ్యలోని లచ్చిగానిలంకలో ఐదుగురు వ్యక్తులు చిక్కుకున్నారు. చల్లపల్లి మండలం ఆముదార్లంకకు చెందిన వీరి కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. 20 గేదెలు, 2 జతల ఎడ్ల కోసం వారంతా పడవలో వెళ్లారు. రాత్రి 10గంటల తర్వాత వారి నుంచి సమాచారం లేదని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లంకలో చిక్కుకున్న వారికోసం గ్రామస్థులు పడవలో వెళ్తున్నారు.

మరోవైపు గుంటూరు జిల్లా కొల్లూరు, కొల్లిపొర మండలాల పరిధిలోని 15 గ్రామాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. అరవింద వారధి వద్ద గండి కారణంగా కృష్ణా కరకట్ట వరకు నీరు చేరింది. వేల ఎకరాల్లో పంటపొలాలు నీటమునిగాయి. లంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇళ్లు వదిలి వచ్చేందుకు అక్కడి ప్రజలు నిరాకరిస్తున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలను మాత్రం అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విద్యుత్ స్తంబాలు నీట ముగిన కారణంగా గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

అమరావతి, బెల్లంకొండ, అచ్చంపేట మండలాల్లో వరద ఉద్ధృతి కొనసాగుతోంది. గుంటూరు జిల్లా పెద్దమద్దూరు వద్ద వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో విజయవాడ-అమరావతి మధ్య నాలుగో రోజు రాకపోకలు నిలిచిపోయాయి. మునుగోడు వద్ద నక్కవాగు ప్రవాహంతో క్రోసూరు-అచ్చంపేట మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. అమరావతి అమరేశ్వరాలయం పార్కింగ్ ప్రదేశానికి, ధ్యానబుద్ధ ప్రాజెక్టు వద్ద పార్కు నిర్మించే ప్రదేశానికి వరద నీరు వచ్చి చేరింది.

**సహాయక చర్యలు ముమ్మరం**

కృష్ణా నదికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీ నుంచి భారీగా నీటిని విడుదల చేస్తుండటంతో దిగువన ఉన్న నదీ పరీవాహక ప్రాంతాలు జలదిగ్బంధమయ్యాయి. దీంతో వరద నివారణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మొత్తం 140 మంది ఫైర్ సిబ్బంది విధుల్లో ఉన్నారు. ముంపు అధికంగా ఉన్న 10 మండలాల్లో 18 బోట్లతో సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారు. రెండు జిల్లాల్లో 180 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

కృష్ణా జిల్లాలోని మోపిదేవి, తోట్లవల్లూరు, కంచికచర్ల గుంటూరులోని కొల్లిపర, కొల్లూరు, తుళ్లూరు, సీతానగరం మండలాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి. కృష్ణా జిల్లాలో 41 పునరావాస కేంద్రాలు, 32 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా గుంటూరులో 15 పునరావాస కేంద్రాలు, 22 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలకు ఆహార పొట్లాలు, మంచినీళ్ల ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు. వరద ప్రభావం కృష్ణా జిల్లాలోని 18 మండలాల్లోని 34 గ్రామాలపై ఉంది. గుంటూరు జిల్లాలోని 14 మండలాల్లోని 53 గ్రామాలపై వరద ప్రభావం కొనసాగుతోంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీవద్ద ఉదయం 8.21 లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో నమోదైంది. బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

## ఏపీలో బలోపేతం చేస్తాం

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి కుంటుబడుతోందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రమంతా వరదతో అతలాకుతలమౌతోంటే వరద బాధితులను పట్టించుకోకుండా విదేశాల్లో విహార యాత్రలు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ప్రాజెక్టులకు రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రభుత్వం ఏదో జిమ్మిక్కు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఇసుక పాలసీ నిలిపివేయడం, ఉపాధి హామీ పనులు ఆగిపోయాయన్నారు సుజనా. ఏపీ ఆర్థిక వ్యవస్థ స్తంభించిందని.. వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. జగన్ ప్రాజెక్టుల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలతో రాష్ట్రానికి నష్టం జరుగుతోందని.. పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్న చట్టంతో పరిశ్రమలు రావని వ్యాఖ్యానించారు. చంద్రబాబుపై వైసీపీ సర్కార్ కక్ష సాధిస్తోందన్నారు సుజనా. అక్రమాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని.. కానీ ఇలా కక్ష సాధించడం సరికాదన్నారు. చంద్రబాబు ఎన్డీయే విధానాలను విభేదించినట్లుగానే వైసీపీ వ్యవహరిస్తే బావుండేదన్నారు. ఇక ఏపీలో వరద రాజకీయంపైనా స్పందించారు. వరదల పేరుతో వైసీపీ, టీడీపీలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. రెండు పార్టీలు వరద బాధితులను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వరదల నియంత్రణ, సహాయక చర్యలపై వైసీపీకి అవగాహన లేదని ఎద్దేవా చేశారు.

ఏపీ, తెలంగాణకు వరద వస్తుందని కర్ణాటక ప్రభుత్వం ముందే సమాచారం ఇచ్చిందని.. ఏపీ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోలేకపోయిందని విమర్శించారు బీజేపీ ఎంపీ. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతోందని.. తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ బలోపేతం అవుతుందన్నారు. 2024 ఎన్నికల నాటికి రెండు రాష్ట్రాల రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తామన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారు

కొద్ది సమయంలోనే కాంగ్రెస్ పార్టీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కశ్మీర్‌పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న తర్వాత ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రాష్ట్రంలో భారీ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా రాష్ట్రంలోని ముఖ్య నేతల్ని అరెస్టు చేశారు. పరిస్థితులు చక్కబడుతున్న కొద్దీ దశలవారీగా ఆంక్షలు తొలగిస్తామని కేంద్రం స్పష్టం చేసింది.

## బాబూ, జగన్.. 'వరద' రాజకీయాలు ఆపండి..

ప్రజా ప్రతినిధులు కరకట్ట చుట్టూ తిరుగుతూ రాజకీయాలు చేస్తూన్నారని పవన్ ధ్వజమెత్తారు. వరద ఉధృతి ఉన్నప్పుడు లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షితంగా ఉండేలా చూడటం ప్రభుత్వం విధి అని గుర్తు చేశారు. ఇది విపత్కాలం. వరద బాధల్లో ఉన్న పేదలను కాపాడండి. 151 సీట్లు వచ్చిన అధికార పార్టీ ప్రజల పట్ల బాధ్యతతో సుపరిపాలన అందించాలి. విమర్శలకు తావిచ్చేలా వ్యవహరించడం మంచిది కాదు. జనసేన ఎప్పుడూ రాజకీయాల్లో హుందాతనం పాటించాలనే కోరుకొంటుంది అని పవన్ అన్నారు. కరకట్ట మీద ఉన్న నిర్మాణాలు మునిగిపోతాయా? లేదా అంటూ డ్రోన్లు ఎగరేసి చూడటమా మంత్రుల బాధ్యత. కరకట్టపై ఉన్న మంతెన సత్యనారాయణ రాజు ప్రకృతి ఆశ్రమం, కేంద్ర హోం మంత్రి అమిత్ షా రెండు రోజుల పాటు బస చేసిన మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు గృహం, అదే వరసలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడి నివాసంతో పాటు ప్రముఖుల ఇళ్లు, శారద పీఠం కార్యక్రమం కోసం తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెళ్లిన ఆశ్రమం ఉన్నాయి. వరద ఉధృతి పెరిగితే అవన్నీ మునుగుతాయి. డ్రోన్ రాజకీయాలు అక్కర్లేదు. ముందుగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను కాపాడి, వారికి కావాల్సిన అన్ని రకాల సహాయాలు చేయాలి అని పవన్ సూచించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విశాఖ విమానాశ్రయంలో కత్తి దాడి జరిగినప్పుడు ఆయనకు ప్రభుత్వం తగిన భద్రత ఇవ్వాలని జనసేన స్పష్టంగా చెప్పిందని పవన్ గుర్తు చేశారు. నాటి పాలకపక్ష నేతలు ఆ దాడి జగన్ తల్లి విజయమ్మ చేయించారని ఆరోపణలు చేస్తే.. ఆవిధంగా మాట్లాడటం సరికాదని తప్పుబట్టామని.. ఏ తల్లీ తన కన్నబిడ్డను చంపుకోవాలని చూడదని చెప్పినట్లు వివరించారు. అలాంటి కువిమర్శలు తగవని చెప్పినట్లు తెలిపారు. వరద బీభత్సం వేళ సాయం చేరడం లేదని ప్రజలు వాపోతున్నారు. కొద్ది రోజులు రాజకీయాలు పక్కనబెట్టి ముంపు బాధిత ప్రాంత ప్రజలకు, రైతులకు సహాయం చేయండి అని పవన్ పేర్కొన్నారు.

# ఘనంగా ఏపియుడబ్ల్యూజె వార్షికోత్సవ వేడుకలు

## మురళీనగర్ వానప్రస్థలో జర్నలిస్టుల సేవలు



కంచరపాలెం: ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. యూనియన్ విశాఖ అర్బన్ ఆధ్వర్యంలో వేర్వేరు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈమేరకు మురళీ నగర్ పట్టాభి రెడ్డి గార్డెన్స్‌లోని వాన ప్రస్థ ఆశ్రమంలో యూనియన్ నగర అధ్యక్షుడు రామచంద్ర రావు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేపట్టారు. అక్కడి వృద్దులకు సేవ చేసి నారాయణ సేవ అందించారు. ఈ ఏడాది సామాజిక సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో వానప్రస్తలో సేవా కార్యక్రమం చేపట్టినట్టు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. యూనియన్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ వారంలో రక్తదానం, జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్టు యూనియన్ అధ్యక్షులు రావుల వలస రామచంద్ర రావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.చంద్ర మోహన్, కోశాధికారి కిల్లి ప్రకాశ్ రావు, ఉపాధ్యక్షులు మెట్ట కృష్ణా రావు, బోట్టా శ్రీరాములు, గోండు అచ్యుత రావు, జాయింట్ సెక్రటరీ గంట్ల ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రమణ బాబు మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడం కూల్చివేత



గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ ద్వారకానగర్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పిలా గోవింద్ సత్యనారాయణకు చెందిన భవనాన్ని కూల్చుతున్న జివిఎంసి అధికారులు. ఆ నిర్మాణానికి అనుమతులు లేవని అక్రమ కట్టడం అంటూ కూల్చివేస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా భారీగా పోలీసులు మోహరించారు.

# అన్న క్యాంటీన్‌లను తెరవాలని ధర్నా



భీమునిపట్నం: భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు ఆద్వర్యంలో భీమిలి చిన్న బజార్‌లో రాష్ట్ర వ్యాప్తంగా మూతపడ్డ అన్న క్యాంటీన్‌లను తెరవాలని ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ. వై.సి.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో దౌర్జన్యాలు, దోపిడీలు పెరిగిపోయాయని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండతో వై.సి.పి. నాయకులు, కార్యకర్తలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఈ దర్నాకు వచ్చిన నాయకులు, కార్యకర్తలుతో భీమిలి చిన్న బజార్‌లో ఉన్న అన్న క్యాంటీన్ దగ్గర రోడ్డుమీద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పేదవాడికి మూడుపూటలా పూటకి 5/- లు చొప్పున రోజుకి 15 లకే కడుపునిండా అన్నం పెట్టిన అన్న క్యాంటీన్‌లను తెరవాలని, పేదలపై ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, సి.యం. డౌన్ డౌన్ అంటూ రోడ్డుమీద బైఠాయించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది కార్మికులు రోడ్డున పడ్డారని, గంటా నూకరాజు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద కక్షపూరితమైన ఆలోచనతో పరిపాలన చేస్తున్నారని, అభివృద్ధిని పక్కనపెట్టి చంద్రబాబు నాయుడుని ఏవో తప్పులు చేసినట్లు దర్యాప్తు పేరిట కాలక్షేపం చేస్తున్నారని, అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే విమర్శించారు. రాష్ట్ర ప్రజలు న్యాయం కోసం రోడ్డు ఎక్కారంటే ఎంత నీచమైన పరిపాలన చేస్తున్నారో అర్ధం చేసుకోవాలని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎంతో దూరదృష్టితో ఎన్నో పరిశ్రమలు తెస్తే పాత పి.ఓ.పి.లను రద్దు చేసి కొత్త టెండర్లకు అవకాశం ఇస్తున్నారని, ఇలాంటప్పుడు ఉపాధి అవకాశాలు ఎలా వస్తాయని గంటా నూకరాజు ప్రశ్నించారు. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌లను వెంటనే తెరవాలని లేని పక్షంలో ఈ రోజు చేసిన ధర్నా మహా ఉద్యమంగా తయారయి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవ కుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కనకల అప్పల నాయుడు, ఊళ్ళ దుర్గారావు, కొక్కిరి అప్పన్న, వాడ మొదలు సత్యారావు,గండిబోయిన పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు సిడిపిఓకి షోకాజ్ నోటీసు జారీ చేయండి

## పిడిని ఆదేశించిన పిఓ బాలాజి



విశాఖపట్నం: కొయ్యూరు సి.డి.పి.ఓ.కి సోకాజ్ నోటీసు జారీ చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డి. కె. బాలాజి ఆదేశించారు. శనివారం ఆర్. ఓ. ఎఫ్. ఆర్. పై అటవీ శాఖ, ఐసీడీఎస్, పంచాయతీ రాజ్ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, తదితర శాఖలతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పై 225 మంది లబ్ధిదారులకు వ్యక్తి గత పట్టాలు జారీకి 613 ఎకరాల భూమికి టైటిల్ డీడ్స్ ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఐ.సీ.డీ.ఎస్ భవనాలు 18, గిరిజన సంక్షేమ శాఖ పనులు 8, పంచాయతీ రాజ్ పనులు 5, ఆర్డబ్ల్యుఎస్ 1 పనులకు కలెక్టర్ అనుమతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ డాక్టర్ సవిజామల వెంకటేశ్వర్, డి.ఎఫ్.ఓ.లు సెల్వం, ఐ.కె.వి.రాజు, వేణు గోపాల్, ఎస్.ఇ.జి. సుధాకర్ రెడ్డి, ఇ.ఇ.లు కె. శ్రీనివాసరావు, కె.వి.ఎస్.ఎన్.కుమార్, రమేష్ కుమార్, ఐ.సీ.డీ.ఎస్.పీడీ విజయ, సి.డి.పి.ఓ.లు, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఖాతాలో నగదు మాయం ..

కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిధి సాయి నగర్ ప్రాంతంలో నివాసముంటున్న యు .రవి నేవల్ డాకియార్డ్ లో విదులు నిర్వహిస్తున్నారు .

శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో స్టేట్ బ్యాంక్ తన ఖాతా లో దఫా దఫా లుగా 7.500 నగదు షాపింగ్ చేసినట్లు సెల్ ఫోన్ కు సందేశం వచింది తన ఖాతాలో నగదు అపహరణకు గురైందని గుర్తించిన రవి శనివారం ఎయిర్ పోర్ట్ పోలీసు లకు పిర్యాదు చేసారు .


# స్వచ్ఛచా పక్షోత్సవాలలో విత్తన బంతుల తయారీ



ఆరిలోవః హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ వారి స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా శనివారం ఆరిలోవలో వున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులతో విత్తన బంతుల తయారీ కార్యక్రమం చేపట్టారు. పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ సహకారంతో 500 మంది విద్యార్థులు లక్ష విత్తన బంతులు ఎర్రమట్టి, ఆవుపేడ మరియు వివిధ మొక్కలైన వేప, గానుగ, చింత, మారేడు, రావి, సీతాఫలం, పనస, నేరేడు, కరక్కాయి, నిద్ర గన్నేరు, కానుగ విత్తనాలతో తయారు చేశారు. వీటిని తదుపరి కార్యక్రమంలో కొండ వాలు ప్రాంతాలలో వెదజల్లుతారు.

కార్యక్రమంలో రత్నం, లలిత, డాక్టర్ నరసింహ దాసు, మహేష్, పల్లి శ్రీనివాస్, కిరణ్ కుమార్ తో పాటు అధ్యాపక సిబ్బంది పాల్గొని స్వచ్ఛతకు, స్వస్థతకు చెట్లపెంపకం ఉపయోగకరమని, దైనందిన జీవితంలో చేట్లను నాటడంలో యువత ముందుండాలని ఉద్బోధించారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



నర్సీపట్నం : నర్సీపట్నం నూకాంబిక అమ్మవారిని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ శనివారం దర్శించుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం నూతనంగా నిర్మించబోయే ఆలయ నమూనాను ఆయన పరిశీలించారు. ఆయన వెంట నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# సెల్ ఫోను దొంగలు అరెస్ట్



భీమునిపట్నం: సెల్ ఫోనులు దొంగిలించిన ఇద్దరు యువకులను అరెస్ట్ చేసామని క్రైం ఎస్.ఐ మధుసూదనరావు తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నవరం జెట్టీని సందర్శించడం కోసం వచ్చే పర్యాటకుల నుండి సెల్ ఫోన్లు తీసివేసేవారని, పర్యాటకులు సముద్రం సందర్శించే సమయంలో తమ ఫోన్లను తమ వాహనాలలో ఉంచడం గ్రహించి అదే గ్రామానికి చెందిన ఉమ్మడి అప్పలరాజు, ఉమ్మడి ఎల్లారావు అనే ఇద్దరు యువకులు ఈ చోరీలు చేసేవారనీ తెలిపారు. తమ సెల్ ఫోనులు పోతున్నాయనీ పర్యాటకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైం ఎస్.ఐ సంతోష్ కుమార్ నిఘా వేసి నిందితులను పట్టుకున్నారు , నిందుతుల నుంచి 23 సెల్ ఫోనులు తీసుకున్నట్లు చెప్పారు.ఎవరివైనా సెల్ ఫోన్‌లు సిమ్ కార్డులతో ఉన్నాయని ఎవరివైనా పోయిన ఆధారాలు చూపించి తీసుకొని వెళ్ళవచ్చని. క్రైం ఎస్..ఐ. మధుసూదనరావు తెలిపారు.

# ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నదానం



భీమునిపట్నం: భీమిలి తగరపువలస రోడ్‌లో ఉన్న ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ట్రస్ట్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కె.ఎస్.ఎన్. మూర్తి లు శనివారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కె ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రతి శనివారం ఆలయంలో మద్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ అన్నప్రసాద స్వీకరణలో సుమారు 500 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వుసిరికల తాతాజీ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



కోటబొమ్మాలి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలో పలు ఫీల్డ్ అసిస్టెంట్లు ఆర్డర్ ఇస్తున్న వైస్సార్సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్

# గ్రామ సచివాలయ ఉద్యోగ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి



విశాఖపట్నం : పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది విశాఖపట్నం,ఆగష్టు, 16:38 గ్రామ సచివాలయ ఉద్యోగాల పరీక్షలకు జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది ఆదేశించారు. శుక్రవారం విజయవాడ నుండి గ్రామ సచివాలయ ఉద్యోగాల పరీక్షలపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు గ్రామ సచివాలయం ఉద్యోగాలకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాలల్లో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, తదితర మౌళిక సదుపాయాలు ఉండాలన్నారు. ఏ ఒక అభ్యర్థి నుండి ఫిర్యాదులు రాకూడదన్నారు. అభ్యర్థులకు రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. రూటు ఆఫీసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, చీఫ్ సూపరింటెండెంట్లు, సూపర్ వైజర్లు, తదితరులను వేసుకోవాలన్నారు. పోలీసు బందోబస్తు పెట్టుకోవాలని తెలిపారు. క్వశ్చన్ పేపర్లు, ఒఎంఆర్ సీట్లు స్ట్రాంగ్ రూంలో భద్రపరచుకోవాలని చెప్పారు.

జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను పరిశీలన చేసి, అందులో బెంచీలు, తాగునీరు వంటి మౌళిక సదుపాయలు ఉన్నదీ లేనిది చూడడం జరుగుతుందని చెప్పారు. పరీక్షా కేంద్రాలను జడ్ పి సిఇఓ ఇప్పటికే పంపడమైనదని తెలిపారు. పరీక్ష సమయంలో సంబంధిత విద్యా సంస్థలకు సెలవు ఉండే విధంగా ఉన్నత విద్యా శాఖ నుండి సూచనలు జారీ చేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూం, ఓఎంఆర్ సీట్స్, తదితర విషయాలపై కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. రూట్ మ్యాప్ లు తయారు చేసుకోవాలని జడ్.పి. సిఇఓను కలెక్టర్ ఆదేశించారు. రూటు ఆఫీసర్లు ఎంతమంది కావాలి, రిజర్వ్ లో ఎంతమంది కావాలలో తెలపాలన్నారు. శాటిలైట్ స్ట్రాంగ్ రూం యొక్క స్థితిగతుల యొక్క వివరాలను తెలిపాలని, చీఫ్ సూపరింటెండెంట్లు, సెంటర్ ప్రత్యేక అధికారులు, వాహనాలు ఎన్ని కావాలో తెలపాలని డి. సెక్షన్ పర్యవేక్షకులు రత్నంకు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎంపిడిఒలు వ్యక్తిగత వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించాలని సి.ఇఒను ఆదేశించారు. రూంల వారీగ ఎంత మంది సరిపోతారో సమాచారం ఉండాలన్నారు. ఈ సమావేశంలో విజయవాడ నుండి గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ గిరిజా శంకర్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా నుండి జివియంసి కమీషనర్ డా. జి. సృజన, జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. శ్రీదేవి, జడ్పి సిఇఒ రమణమూర్తి, డిపిఒ కృష్ణకుమారి, యుసిడి పిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.-

# ఐఇఇఇ గీతం విద్యార్థి విభాగానికి అవార్డు



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజననీరింగ్ విభాగంలో గల ప్రముఖ వృత్తి నిపుణుల సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐఇఇఇ) విద్యార్థి విభాగానికి అత్యుత్తమ అవార్డు లభించింది. ఇంజనీరింగ్ వృత్తిలో నైపుణ్యాలను పెంచడానికి జాతీయ స్థాయిలో ఏర్పాటయిన ఐఇఇఇ గీతం శాఖలో దాదాపు 200 వందల మంది విద్యార్థులు సభ్యులుగా ఉన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో ఐఇఇఇ విద్యార్థి శాఖ 2018-19 విద్యా సంవత్సరంలో 43కు పైగా వివిధ సదస్సులను, సాంకేతిక ప్రసంగాలను, జాతీయ స్థాయి యువజనోత్సవంలో నిర్వహించిందని విద్యార్థి విభాగం అద్యక్షుడు సాయి ఆషిక్ తెలిపారు.

ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలలో గల 60 విద్యా సంస్థల నుంచి అత్యుత్తమ విద్యార్థి విభాగంగా గీతం ఐఇఇఇ శాఖ ఎంపిక అయ్యిందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఐఇఇఇ స్టూడెంట్ కాంగ్రెస్ లో ఈ అవార్డును అందజేశారని తెలిపారు.

కాగా అవార్డు అందుకున్న ఐఇఇఇ గీతం విద్యార్థి విభాగాన్ని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.ఎలిజిబెత్ రాణి, విద్యార్థి విభాగం డైరక్టర్ కె.వీరభద్రం, గీతం ఇ.సి.ఇ విభాగం అధిపతి డాక్టర్ పి.వి.వై.జయశ్రీ, సిఇసి విభాగం అధిపతి తమ్మిరెడ్డి, ఐఇఇఇ కార్యదర్శి మహ్మద్ కె.ఎమ్.చిస్టి, డాక్టర్ టి.గౌరీ తదితరులు అభినందించారు.


ఈస్ట్ కోస్ట్ రైల్వే

ఇంజనీరింగు పనులు

(1) టెండరు ప్రకటన నెం. eT-WAT-South-22-2019, తేదీ. 08.08.2019

పని పేరు: అసిస్టెంట్ డివిజన్ ఇంజనీరు/ట్రాక్/వాల్తేరు వారి పరిధీలో మెయిన్ లైను నందు దువ్వాడ (IN)-కోరుకొండ (IN) మరియు విశాఖపట్నం (EX) - గోపాలపట్నం స్టేషన్లు సెక్షన్ మధ్యన 30.06.2020 కాలం ముగిసే వరకు సివిల్ జోనల్ పనులు.

పని విలువ సుమారు: ₹ 1,78,66,007.40, బయానా: ₹ 2,39,340/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 30.06.2020.

(2) టెండరు ప్రకటన నెం. eT-WAT-South-23-2019, తేదీ. 08.08.2019

పని పేరు: అసిస్టెంట్ డివిజన్ ఇంజనీరు/మందర్దిస MYD /వాల్తేరు వారి పరిధీలో మార్షలింగ్ యార్డు సెక్షన్‌లో 30.06.2020 కాలం ముగిసే వరకు సివిల్ జోనల్ పనులు.

పని విలువ సుమారు: ₹ 1,39,77,069/-, బయానా: ₹ 2,19,890/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 30.06.2020.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం (అన్ని టెండర్లు కొరకు): 12.09.2019న 1330 గంటలు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

PR-299/K/19-20

విజయభాను

సంపాదకీయం

## ఆర్థికమాంద్యం

దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతుండటంతో పారిశ్రామిక వర్గాలలో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చించారు. సీతారామన్ ఇప్పటికే వివిధ రంగాల ప్రతినిధులతో సమావేశమై ఈ విషమ పరిస్థితిని అధిగమించే మార్గాలపై సంప్రదింపులు జరిపారు. ఆర్థిక రంగంలో ఊపు తేవడానికి ఉద్దీపన పథకాన్ని అమలుచేస్తారనే ఆశాభావం పారిశ్రామికవర్గాలలో వ్యక్తమవుతున్నది. పారిశ్రామిక సంస్థలకు పన్నులు తగ్గించడం, ప్రోత్సహకాలు అందించడం, వ్యయం తగ్గడంతో పాటు, సులభ వాణిజ్య విధానాలు అవలంబించాలని కేంద్రం భావిస్తున్నది. అనేక వస్తువులపై పరోక్ష పన్నులు తగ్గించడం ద్వారా వినియోగం పెంచాలనే ఆలోచిస్తున్నది. వాహన రంగాల వారు జీఎస్టీ తగ్గించాలని కోరారు. వాహన, రియల్ ఎస్టేట్ రంగాలు మొదలుకొని సాధారణ వినియోగ వస్తువుల వరకు అమ్మకాలు భారీగా తగ్గిపోయాయి, నిరుద్యోగం పెరిగిపోయింది. మోదీ మొదటి విడత పాలన ప్రారంభం అయినప్పటి నుంచి పలు రంగాలలో అనిశ్చితి నెలకొన్నది. కానీ కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం కాలేదు. మోదీ ప్రభుత్వం తీసుకున్న రెండు ప్రధాన నిర్ణయాలు దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీశాయి. మొదటి పెద్ద నోట్ల రద్దు అయితే రెండవది జీఎస్టీ. పెద్దనోట్ల రద్దు వల్ల ప్రధాని చెప్పిన సత్ఫలితాలు ఏవీ రాలేదు. కానీ ప్రతి రంగం దిగజారిపోయింది. బ్యాంకింగ్ రంగంతో నిమిత్తంలేని గ్రామీణ ఆర్థికవ్యవస్థ మరింతగా ఛిన్నాభిన్నమైంది. ఇప్పటికే సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగం కోలుకోలేనంత దెబ్బతిన్నది. చిన్న మధ్యతరహా పరిశ్రమల రంగాలు, చిల్లర వ్యాపారాలు కుదేలయ్యాయి. ఈ ప్రభావం మిగతా అన్నిరంగాలపై పడ్డది. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఫలితంగా, 2018 నుంచే స్థూల, సూక్ష్మ ఆర్థిక సూచికలు మందగమనాన్ని సూచించాయి. ఆర్థిక సంక్షోభం ముంగిటిలో ఉన్నామనేది ఇప్పుడు స్పష్టంగా తెలిసిపోతున్నది. ఆర్థికవేత్తలు చెబుతున్న ప్రకారం- నేటి ఆర్థిక వ్యవస్థలకు ప్రధాన చోదకశక్తులు పబ్లిక్, ప్రైవేట్ పెట్టుబడులు, ఎగుమతులు, వినియోగదారుల కొనుగోళ్ళు. ఈ నాలుగు రంగాలు ఆశాజనకంగా లేవు. ప్రత్యక్షం గా, పరోక్షంగా ప్రభుత్వ విధానాల ప్రభావం వల్ల ప్రైవేటు పెట్టుబడులు తగ్గిపోయాయి. 2014లో యూపీఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండేండ్లకు 2006- 07 నుంచి 2010- 11 నాటి వరకు సగటున 25 లక్షల కోట్ల మేర ప్రైవేటు పెట్టుబడులు వస్తే, మోదీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2018-19 నాటికి 9.5 లక్షలకు దిగజారాయి. 2004 నుంచి ఏనాడు ఇంత కనిష్ఠ స్థాయిలో కొత్త పెట్టుబడులు లేవు. మొత్తం పెట్టుబడుల్లో మూడింట రెండు వంతులు ఉన్న ప్రైవేటు పెట్టుబడులు 47 శాతానికి పడిపోయాయి. అత్యంత ఎక్కువగా విదేశీ పర్యటనలు చేసిన ప్రధాని మోదీ హయాంలో ఎగుమతులు భారీగా తగ్గిపోయాయి. 2013-14లో 314.88 బిలియన్ డాలర్ల ఎగుమతులు ఉంటే, ఆ తరువాత తగ్గిపోవడమే తప్ప మించిపోయింది లేదు. కొంతకాలం ప్రభుత్వ పెట్టుబడులు ఆర్థికవ్యవస్థను నడిపించాయి. జీఎస్టీ వసూళ్ళు ఆశించినస్థాయిలో లేకపోవడంతో పాటు, లోటును తగ్గించడం, ఇతర కారణాల వల్ల ప్రభుత్వం వ్యయం తగ్గిపోయింది. మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టు వినియోగదారుల కొనుగోళ్ళు తగ్గిపోయాయి. వినియోగదారులు వస్తువులు కొనకుంటే చాలు, ప్రపంచమంతా మహామాంద్యంలో కూరుకుపోక తప్పదు. ఇప్పుడు జరుగుతున్నది అదే. ఈ పరిస్థితుల్లో ఏదో ఉద్దీపనలు కాదు, భారీగా విధానపరమైన మార్పులు అవసరం. దేశీయరంగంలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా అనిశ్చిత పరిస్థితులు ఉన్నాయనేది మోదీ ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాలె. ప్రపంచవ్యాప్తంగా 2020 నాటికి పలు దేశాలు మాంద్యంలోకి జారిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ కుంచించుకుపోతున్నది. ఇటలీలో ఉత్పత్తి తగ్గింది, నిరుద్యోగం పెరిగింది. భారీ రుణం, రాజకీయ అనిశ్చితి మూలంగా ఆర్థిక పరిస్థితి మరింత దిగజారే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రపంచంలోని నాలుగవ పెద్ద ఆర్థికవ్యవస్థ అయిన జర్మనీ కూడా మాంద్యం అంచున ఉన్నది. లాటిన్ అమెరికాలో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అయిన బ్రెజిల్‌లో ఉత్పత్తి తగ్గింది, నిరుద్యోగం పెరిగింది. మెక్సికో ఆర్థికవ్యవస్థ బలహీనంగా ఉన్నది. వాణిజ్య కేంద్రాలుగా భాసిల్లిన హాంకాంగ్, సింగపూర్ ఆర్థిక వ్యవస్థలు లుకలుకలాడుతున్నాయి. చైనా ఆర్థిక వ్యవస్థ కూడా మందగమనంలోనే ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తిరంగం సంక్షోభంలో ఉన్నది, సేవల రంగం కూడా దిగజారింది. అమెరికా, చైనా వాణిజ్య- సాంకేతిక యుద్ధం ముగిసే సూచనలు కనిపించడం లేదు. యూరప్‌లో ఆర్థిక, రాజకీయ, విధానపరమైన సమస్యలు తలెత్తున్నాయి. భారత్ వర్ధమాన దేశమే కాదనీ, ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల కింద రాయితీలు పొందడమేమిటని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారు. తాము డబ్ల్యుటివో నుంచి బయటపడతామని కూడా బెదిరిస్తున్నారు.

## బాటమ్ -అప్ విధానంతో సాంకేతిక వృద్ధి

**సరికొత్త ఆలోచనల కోసం బహుళస్థాయి సంప్రదింపుల వర్క్ షాప్ ప్రారంభం**



విశాఖపట్నం : ఆలోచనలను సృష్టించేందుకు ఈ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నారు. సిండికేట్ బ్యాంక్ శనివారం ప్రాథమిక స్థాయిలో సరికొత్త ఆలోచనలను సృష్టించేందుకు సంప్రదింపుల వర్క్‌షాప్‌లను ప్రారంభించింది. ఈ వర్క్‌షాప్‌ల ప్రధాన లక్ష్యం బ్యాంక్ వద్ద ఆలోచనా ప్రక్రియను ఉత్తేజపరిచేందుకు బాటమ్ -అప్ విధానాన్ని అందించడం. జాతీయ ప్రాధాన్యతల కనుగుణంగా సాంకేతికత వినియోగం వృద్ధి చేయడం ద్వారా బ్యాకింగ్‌ను ఆప్టిమైజ్ చేయడం ఈ ఆలోచనల ప్రధాన లక్ష్యం. ఈ విస్తృతస్థాయి వర్క్‌షాప్‌లలో అన్ని శాఖల అధిపతులు/ విశాఖపట్నం కాకినాడ ప్రాంతం నుంచి ఫీల్డ్ ఫంక్షనరీస్ హాజరయ్యారు. ఈ ఆలోచనలు మరియు సంప్రదింపుల విధానాన్ని బ్రాంచ్ స్థాయిలో ప్రారంభించి అనంతరం నగర స్థాయికి, ఆ తరువాత రాష్ట్ర మరియు జాతీయ స్థాయికి తీసుకువెళ్లారు. ఈ బాటమ్ -అప్ విధానాన్ని పూర్తిస్థాయి సమ్మిళిత విధానం కోసం స్వీకరించారు. తద్వారా చురుకైన రీతిలో సేవలు పూర్తి స్థాయిలో అందుతున్నాయనే భరోసా కల్పించనున్నారు. బ్యాంకు ఇప్పటికే సాంకేతికంగా అత్యాధునిక ఆవిష్కరణల వైపు దృష్టి సారించిన వేళ, ఈ చర్చలు వినియోగదారుల పట్ల తమ నిబద్ధత ప్రయాణం వేగవంతం చేసేందుకు తోడ్పడతాయి. ఈ వర్క్షాప్ల గత ఐదేళ్లలో పలు వ్యాపార విభాగాలలో బ్యాంకు యొక్క పనితీరు సమీక్షించడంతో ప్రారంభమవుతాయి. తద్వారా నిర్దిష్టమైన లోపాలను గుర్తించడం మరియు వృద్ధి సామర్థ్యం కనుగొనడం సాధ్యమవుతుంది. బ్యాంకింగ్ కు సంబంధించి పలు విధానాలను సమీక్షించి మెరుగుపరుచుకునేందుకు లోతైన ఆలోచనా విధానాన్ని తీసుకున్నారు. ఇది బ్యాంకు యొక్క భవిష్యత్ రోడ్ మ్యాప్ ను సృష్టిస్తుంది.

ఈ జాతీయ ప్రాధాన్యతలలో ఆర్థికాభివృద్ధి మరియు మౌలిక వసతులకి ఋణ మద్దతు, అందరికీ ఇళ్లు, మహిళా సాధికారిత, స్వచ్ఛభారత్, ఎంఎస్ఎంఈలు మరియు ముద్ర, విద్య ఋణాలు, టెక్నాలజీ, ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్, రైతుల ఆదాయం వృద్ధి చేసేందుకు తోడ్పాటు, డిజిటల్ ఆర్థికవ్యవస్థ దిశగా తోడ్పాటు, కార్పోరేట్ సామాజిక బాధ్యత మొదలైనవి ఉన్నాయి. నూతన కార్యక్రమం ఏది రూపొందించినా దేశ ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా వాటిని సిండికేట్ బ్యాంకు రూపొందిస్తుంటుంది.

# ఆర్థికాభివృద్ధికి సాంకేతిక విద్య దోహదం

**- దేశాభివృద్ధికి ఇది ఎంతో కీలక పాత్ర - రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్**



కాకినాడ : జె.ఎన్.టి.యు.లో నిర్వహించిన 7వ స్నాతకోత్సవంలో గవర్నర్ మరియు జె.ఎన్.టి.యు. ఛాన్సిలర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అధ్యాపకవర్గం, గోల్డ్ మెడల్ , డాక్టరేట్ పట్టాలు పొందిన వారిని ఉద్దేశించి మాట్లాడారు. జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్శిటీ (జె.ఎన్.టి.యు.)లో ఉన్నత విద్యను అభ్యసించి పట్టాలు పొందిన వారు భావి తరాలకు ఆదర్శవంతంగా నిలవాలని గవర్నర్ ఆకాంక్షించారు. జె.ఎన్.టి.యు.లో విద్యను అభ్యసించిన వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు ఉన్నత ఆశయాలతో ఈ సంస్థ ముందుకు తీసుకు వెళ్ళడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చక్కటి క్రమశిక్షణ, భక్తి భావం సంస్థ పని తీరుకు నిదర్శనమన్నారు. సాంకేతిక విద్య మానవ వనరులను అభివృద్ధి చేసుకోవడంతో పాటు, నైపుణ్యం, పారిశ్రామిక వృద్ధికి తోహదపడుతున్నాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించాలనే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం మేక్-ఇన్-ఇండియా , స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా , డిజిటల్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టి యువతను ప్రోత్సహించి, ప్రపంచంలో మన దేశం మొదటి స్థానంలో నిలిచే విధంగా ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం ద్వారా యువత తాము కోరుకుంటున్న విధంగా సహకారం అందిస్తుందన్నారు. మేక్-ఇన్-ఇండియా ద్వారా నైపుణ్య సామర్థ్యాలను వెలికి

వైస్‌ఛాన్సిలర్ ప్రొ .యం.రామలింగరాజు మాట్లాడుతూ సంస్థ ఏర్పాటు అయినప్పటి నుండి దశల వారీగా జె.యన్.టి.యు. ఎంతో సాంకేతిక నైపుణ్యత సాధించి, అంతర్జాతీయ ఖ్యాతి చెందిందన్నారు. ఈ సందర్భంగా వైస్-ఛాన్సిలర్ జె.యన్.టి.యు. నాటి నుండి నేటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. జే.ఎన్.టి.యు. రిజిస్ట్రార్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ కళాశాల నేటి అవసరాలకు అనుగుణమైన సాంకేతికపరమైన విద్యా విధానాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా బి.హెచ్.ఇ.ఎల్. మాజీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బొంత ప్రసాదరావుకు జె.యన్.టి.యు. కళాశాల తరుపున గవర్నర్ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. అదే విధంగా జె.యన్.టి.యు. అనుబంధ సంస్థల్లో చదువుతున్న, అధ్యాపక వృత్తిలో ఉండి డాక్టరేట్ పొందిన వారికి గోల్డ్ మెడల్స్, డాక్టరేట్ పట్టాలు గవర్నర్ చేతులు మీదుగా అందించారు. గౌరవ డాక్టరేట్ గ్రహీత బొంత ప్రసాద్ రావు మాట్లాడుతూ శక్తి సామర్థ్యం ఉన్న ప్రతి ఒక్కరూ అకుంటిత దీక్షతో అపజయాలను వదిలి, ముందు చూపుతో ముందుకు వెళితే లక్ష్యాలు సాధించవచ్చునని తెలిపారు. తొలుతగా గవర్నర్ గన్నవరం విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌కు ఉ.9.45 నిమిషాలకు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద గవర్నర్ కు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ , కాకినాడ పార్లమెంటు సభ్యులు వంగా గీత, అమలాపురం పార్లమెంటు సభ్యులు చింతా అనురాధ, శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి , మేయర్ సుంకర పావని, కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, ఎస్.పి. అద్నాన్ నయీం అస్మి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ పెరేడ్ గ్రౌండ్ నుండి బయలుదేరి జెఎన్.టి.యు. అతిధి గృహానికి చేరుకుని, కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జె.యన్.టి.యు. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని జె.యన్.టి.యు. అలుమిని ఆడిటోరియంకు చేరుకున్నారు.

## పాఠశాల విద్యార్థులు పుస్తకాలు పంపిణీ



నాతవరం : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆవిర్భవ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నాతవరం పంచాయతీ శివారు చినజగ్గంపేట గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా వచ్చిన వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు మాట్లాడుతూ పాత్రికేయులు కూడా యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం పిల్లలకు పలకలు పంపిణీ చేశారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పైల పోతురాజు, శెట్టి నూకరాజు, బీజేపీ నాయకులు లాలం వెంకటరమణ, విక్రమ్, సూరిబాబు, ఉపాద్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నర్సీపట్నం ఏఎస్పీ రిషాంత్‌రెడ్డిని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని ఏఎస్పీని కోరానన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నర్సీపట్నంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరామన్నారు. ఎమ్మెల్యే వెంట నర్సీపట్నం మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# క్రిటికల్ కేర్‌పై అవగాహన సదస్సు



విశాఖపట్నం : : అత్యవసర పరిస్థితుల్లో, ప్రమాదాల్లో తీవ్ర గాయాలపాలైన వారికి ఎటువంటి వైద్య సేవలను వైద్యులు అందివ్వాలనే దానిపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం వైద్యులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక హోటల్లో నిర్వహించిన క్రిటికల్ కేర్ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రస్తుత సాంకేతిక వైద్య పరిజ్ఞానాన్ని వైద్యులు ఎలా ఉపయోగి ంచాలనే దానిపై నిర్వహించిన ఇటువంటి సదస్సు ఏర్పాటు చేయడం వైద్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత వైద్యపరంగా విశాఖ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటువంటి తరుణంలో క్రిటికల్ కేర్ సదస్సు విశాఖలో ఏర్పాటు చేయడంవల్ల ఇక్కడ వైద్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. అత్యవసర విభాగాల్లో ఉన్న రోగులు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో చనిపోతే సంబంధిత వైద్యులపై మృతుని బంధువులు దాడి చేయడం దుర్మార్గమన్నారు. వైద్యుల పై దాడులు జరగకుండా చట్టాలను మరింత కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ప్రముఖ వైద్యులు మోహన్‌ఎస్‌మహారాజు, రాజగోపాల్, జెవి పీటర్, రామకృష్ణ, అనీల్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రవీంద్రబాబు, తదితరులు మాట్లాడుతూ ప్రస్తుతం వైద్య విభాగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో అభివృద్ధి చెందిందని ఈ టెక్నాలజీని ఉపయోగించుకుని అత్యవసర విభాగాల్లో వైద్య సేవలు తీసుకుంటున్న రోగులకు ఎటువంటి వైద్యం అందివ్వాలని దానిపై సుదీర్ఘంగా ప్రసంగించారు.

17, 18 తేదీలలో జరగనున్న ఈ సదస్సుకు ఆంధ్ర తెలంగాణ తో పాటు తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలకు చెందిన 700 మంది వివిధ విభాగాలకు చెందిన విద్య ప్రముఖులు హాజరయ్యారు.

## రైతులంతా వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకంలో సభ్యులుగా చేరాలి

గొలుగొండ : ప్రతి రైతు వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకంలో సభ్యులుగా చేరాలని గొలుగొండ మండల వ్యవసాయ అధికారి మధుసూదన్‌రావు కోరారు. ఖరీఫ్ సీజన్‌కు వరి పంట భీమా చేయించుకోవడానికి ఈ నెల 21తేదీతో గడువు ముగుస్తుందన్నారు. కావున రైతులందరూ వ్యవసాయ శాఖ సిబ్బంది, మీ సేవ సెంటర్‌లను సంప్రదించి వైయస్సార్ ఉచిత పంటల భీమా పథకంలో వెంటనే ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఖరీఫ్ 2018-19 సంవత్సరంలో ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం కింద వరి పంట ఇన్సూరెన్స్ నమోదు చేసుకొని పంట దిగుబడి అంచనాలో తక్కువ వచ్చిన రైతులుకు, బ్యాంకు నుండి రుణం పొంది ఇన్సూరెన్స్ చేయించుకున్న రైతులకు, వ్యవసాయ శాఖ ద్వారా నాన్ లోన్ ఫార్మర్‌లు పంటల భీమా పథకంలో ఇన్సూరెన్స్ చేయించుకున్న రైతులుకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం కింద ఇన్సూరెన్స్ 190 మంది రైతులుకు రూ.78,23,508లు విడుదల అయినట్లు వ్యవసాయ సంయుక్త సంచాలకులు, విశాఖపట్నం వారి ద్వారా ఆదేశాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. కావున వరి పంట సాగు చేసుకునే ప్రతి రైతు వెంటనే పంటల భీమా పథకంలో సభ్యులుగా చేరాలని ఆయన కోరారు.

## సేవా దృక్పదంతో వాలంటీర్లు పని చేయాలి

**మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు**



కోటవురట్ల : సేవా దృక్పదంతో వాలంటీర్లు పని చేయాలని మాజీ ఎమ్మెల్సీ, వైసిపి సీనియర్ నాయకులు డివి.సూర్యనారాయణరాజు అన్నారు. కైలాసపట్నం కల్యాణ మండపంలో వాలంటీర్లతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నూతన ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు ప్రజాసేవకులన్నారు. పథకాలు పంపిణీ, మంజూరులో రాజకీయాలకు అతీతంగా జరగాలన్నారు. అనంతరం గ్రామస్థులు, వాలంటీర్లు సూర్యనారాయణరాజును, గ్రామ మాజీ సర్పంచ్ సిద్దాబత్తుల నాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చామంతుల శ్రీనివాసరావు, నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..



అరకులోయ : మండలంలో నందివలస (గన్నేల)జంక్షన్ వద్ద శు క్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మ ృతి చెందాడు.నందివలస గ్రామానికి చెందిన ఉమ్మడి.డో0బు(25) అనే యువకుడు పొలంగుడ గ్రామానికి వెళ్ళి తన పాపను స్కూటీ మీద తీసుకు వస్తు మార్గమద్యం నందివలస సమీపంలో ప్రమాదానికి గురియ్యి అక్కడికక్కడే మ ృతి చెందాడు.చిన్నారి చిట్టితల్లి ఇందు(6) కు తీవ్ర గాయాలు కావడంతో అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన ప్రదమ చికిత్స అనంతరం విశాఖపట్నం కె.జి.ఎచ్ కి తరలించారు.ఈ మరణంతో యువకుడు బార్య తన బంధువులు గ్రామస్థులు కన్నీటి సాంద్రములో మునిగారు.

## శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఘనంగా శ్రావణలక్ష్మిపూజలు



బురుజుపేట : ఉత్త రాంధ్ర జిల్లాల ఇలవేల్పు, ఆంధ్రుల ఆరాధ్యదైవం, సౌభాగ్య ప్రదాయిని అయిన విశాఖ నగరంలో గల శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ లక్ష్మి పూజలు ప్రారంభ మయ్యాయి. గత 14 సంవత్సరములుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ శ్రీ లక్ష్మి పూజలను నిర్వహించుట జరుగుచున్నది. శనివారం వేదమంత్రముల మధ్య, నాదస్వర సుస్వరాలు మధ్య శ్రీ లక్ష్మి పూజలు ప్రారంభించారు. మొత్తం 52 మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు. పోస్టల్ ద్వారా భక్తుల పేరున పూజ నిర్వహించి వారి ప్రసాదములు పంపుట జరిగినది. ఈ పూజకు కావలసిన పూజా సామాగ్రి దేవస్థానం వారే సమకూర్చేదరు. పూజ రుసుము రూ. 400/-. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి మరియు ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి వి. రాంబాబు, పర్యవేక్షకులు రాజు, ఏ. త్రిమూర్తులు, వేదపండితులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## టిక్‌టాక్‌లో ఉత్తరాఖండ్ పోలీసులు..

మంచి పనికోసం ఖాతా తెరిచిన ఖాకీలు

డెహ్రాడూన్: టిక్‌టాక్.. ఇప్పటివరకు ట్రెండ్‌ను ఫాలో అవడం కోసం లేదా ఫేమస్ అవడం కోసం చాలా మంది ఈ వీడియోలు చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు విధుల సమయంలో టిక్‌టాక్‌లు చేసి ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. అయితే ఉత్తరాఖండ్ పోలీసులు మాత్రం ఓ మంచి పని కోసం టిక్‌టాక్‌లో ఖాతా తెరిచి అందరి ప్రశంసలు పొందుతున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## గ్రామ సచివాలయం పరీక్ష కేంద్రాలను పరిశీలించిన మండల అధికారులు

అనంతగిరి : మండలంలో గ్రామసచివాలయ పరీక్షలకు అనంతగిరి మండల కేంద్రము లో పరీక్ష కేంద్రాలను అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్, అనంతగిరి మండల తహసీల్దార్ వెంకట వరప్రసాద్,మండల విద్యాశాఖ అధికారి ఎల్ బి వెంకట్రావు,ఏటిడబ్ల్యూ సూర్యనారాయణ,కలసి అనంతగిరి 1. ప్రభుత్వ జూనియర్ కళాశాల,2, ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు(1) 3.ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, (బాలురు)కొత్తవలసలో 4. ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలికల (2)లో పరీక్షలు జరుపుటకు పరిశీలించడం జరిగిందని అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ తెలిపారు.

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

## నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థుల నాటిక ప్రదర్శన

చోడవరం : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ప్రవేశపెట్టి నో బ్యాగ్ డే సందర్భంగా మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లఘునాటికలను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు గొల్లు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శిభిచక్రవర్తి దాన గుణంపై లఘునాటిక ప్రదర్శించి, పిల్లల్లో దానం గుణం, ప్రేమ, వాత్సల్యాలపై సవివరంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.



నాటికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

## పీలా జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు



అనకాపల్లి : అనకాపల్లి మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పుట్టిన రోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఆర్ఈసిఎస్ మాజీ చైర్మన్ మలసాలరమణారావు తెలిపారు.

పట్టణంలోని పీలా క్యాంపు కార్యాలయం వద్ద, జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం గవరపాలెంలో పీలా గోవింద సత్యనారాయణ క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కటింగ్ నిర్వ హించడం జరుగు తుందన్నారు. అనం తరం అల్పాహారం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

అలాగే ఎన్టీఆర్ ఆసుపత్రిలో వృద్దులకు, గర్భిణీలకు రోగు లకు పండ్లు రొట్లు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయ కులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మళ్ల సురేంద్ర, కొణతాల నూకు నాయుడు, కొణతాల శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, మళ్ల శ్రీరాములు, బుద్ధ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం నిల్ - రోగులు ఫుల్

### కిక్కిరిసిన ప్రాథమిక వైద్యశాల




పెద్దాపురం: ఆంధ్రప్రదేశ్ వైద్య-విధాన పరిషత్ పెద్దాపురం ఏరియా ఆసుపత్రిలో అనారోగ్యంతో వైద్యం కొరకు వచ్చిన వారితో కిక్కిరిసిపోయి, పడిగాపులు పడు తున్నారు. క్యూలైన్‌లో నిలబడలేక వృద్ధులు నేలపై కూర్చుండిపోతున్నారు. అయితే ఈ అసౌకర్యానికి కారణం ఆసుపత్రిలో వైద్యులు కొరత కారణం కావడమే అని సిబ్బంది చెబుతున్నారు. ఆసుపత్రిలో నిరంతరం వైద్యసేవలు అందించడానికి 8మంది వైద్యులు అవసరం తప్పనిసరి. కాని ప్రస్తుతం ఇద్దరు డాక్టర్లు, ఒకరు గైనకాలజీకి సంబంధించిన డా.వర్మ, పిల్లలకు సంబంధించిన డా.సునీతలు మాత్రమే అందు బాటులో వున్నారు. నియోజకవర్గం కేంద్రంగా సుమారు 40 గ్రామాలకు వైద్యసేవలు అందించడానికి, అనువుగా ఉండడానికి నిర్మించిన పెద్దాపురం ఏరియా ఆసుపత్రి ప్రస్తుతం పేరుకు మాత్రమే పనిచేస్తుందని బాధితులు వాపోతున్నారు. ఆసుపత్రికి రాజకీయ నాయకులు అధి పత్యం ఉన్నప్పటికి దానిని పట్టించుకునే నాథుడు లేడు. ప్రజలను పట్టించు కోకుండా పదవులు పొంది ప్రచారానికి పరిమితమైన నాయ కులు పట్ల అసంతృప్తిని, ఆగ్రహాన్ని బాధితులు వ్యక్తం చేస్తున్నారు.



వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులతో బాధితు లకు తక్షణం వైద్యసేవలు అందించడానికి ఆసుపత్రికి పూర్తి స్థాయి వైద్యులను పంపి, ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## సరికొత్త ఆలోచనలతో, సంప్రదింపులతో బ్యాంకర్స్ సమావేశము




విశాఖపట్నం : మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో రీజనల్/స్టేట్/ నేషనల్ స్థాయిలలో కొత్త ఆలో చనలకు మరియు బ్రాంచీల స్థాయినుండి సంప్రదింపులద్వారా బ్యాంకర్స్ సమావేశము నిర్వహించుటకు ప్రతిపాదన చేయబడినది. ఈ విధానాన్ని 3 స్టేజీలుగా విభజించడమైనది.

స్టేజ్ -1 : అన్ని బ్రాంచీలను కలుపుకొని 17 & 18 తేదీలలో ఆగష్టు 2019న బ్రాంచి లెవల్ మరియు రీజినల్ లెవల్ సమావేశం నిర్వహించబడును.

స్టేజ్ -2:23 మరియు 24వ తేదీలలో ఆగష్టు, 2019న యస్ఎల్ బిసి/ స్టేట్ లెవల్ సమావేశం జరుగును.

స్టేజ్ -3: న్యూఢిల్లీలో రెండు రోజులు నేషనల్ లెవల్ సమావేశం జరుగును.

ఈ సందర్భంలో మన ప్రియతమ జనరల్ మేనేజర్ (ఐ & సి) శ్రీ బి. నాగార్జున ఈ జోన్ క్రింద కవర్ చేయబడిన 64 బ్రాంచీల జోనల్ మేనేజర్ రామకుమార్ దాస్ డ్ డిప్యూటీ జోనల్ మేనేజర్ పి.ఓ. వెంకటరమణ సమక్షంలో విశాఖపట్నం, జోనల్ ఆఫీసు ఇండియన్ బ్యాంక్ వద్ద శనివారం జరిగిన విశాఖపట్నం జోన్ లెవల్ సమావేశంలో పాల్గొన్నారు.

## టైలర్‌లకు 100 కోట్లు కేటాయించినందుకు జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు



సబ్బవరం : ఆంధ్రరాష్ట్రం ప్రభుత్వం బడ్జెట్‌లో టైలర్‌కు 100 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సబ్బవరం మండల ప్రైమరీ టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కృతజ్ఞతలు తెలియజేశారు. మండల కేంద్రం లోని స్థానిక రామాలయం ఆవరణలో శనివారం మండల టైలర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా విశాఖ జిల్లా టైలర్స్ ప్రధాన కార్యదర్శి అతికిశెట్టి సత్య నారాయణ పాల్గొని ఆయన మాట్లాడుతూ టైలర్ వృత్తి ఇది వరకు ఎంతో శైలమ్‌గా ఉండేది. ఇప్పుడు మార్కెట్‌లో రడీమేడ్ దుస్తులు అందు [illegible] దీనంగా తయారైందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో టైలర్ సమస్యలు విని రాష్ట్ర బడ్జెట్ 100 కోట్లు ఇచ్చిన ప్రభుత్వానికి టైలర్స్ అందరూ ముఖ్యమంత్రికి జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. టైలర్లు 50 సం,,లు వచ్చిన వాళ్లకి పింఛన్ సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్ అధ్యక్షులు గోపి, నర్సింగరావు, ఆర్.కె టైలర్ (రాము), బి.కె.రాజు, ఎ.సోంబాబు, కర్రి.దేముడుబాబు, ఆర్.బాలకృష్ణ, ఎస్.సూర్యనారాయణ, ఎన్.కోటి, రామకృష్ణ, ఎ.పైడిలింగం తదితరులు పాల్గొన్నారు.

## కాపుల సమస్యలు పరిష్కారానికి ప్రణాళికలు

### - పద్మనాభనగర్‌లో శ్రీకృష్ణ దేవరాయుల విగ్రహం ఏర్పాటు - ఘనంగా గోపాలపట్నం కేటీబీ సంఘం వార్షికోత్సవం



విశాఖపట్నం: గోపాలపట్నం ప్రాంతానికి చెందిన 66,67,68 వార్డుల శ్రీ కృష్ణదేవరాయుల కాపు, తెలగ, బలిజ సంక్షేమ సేవా సంఘం తొలి వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ నూకాంభికా ఆలయం వెనుక ఉన్న నాయుడు గ్రాండ్స్‌లో జరిగిన ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు గొర్లె కృష్ణమూర్తి నాయుడు, అధ్యక్షులు గంధ్రెడ్డి సత్యనారాయణ (పెదబాబు), గౌరవ సలహాదారు గంట్ల శ్రీనుబాబు, ప్రధాన కార్యదర్శి కంపర సత్తిబాబు, సంఘం సీనియర్ నాయకులు చింతల అప్పలనాయుడుతో పాటు పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ కాపు, తెలగ, బలిజల సంక్షేమానికి సంఘం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు. పద్మనాభనగర్‌లో నూతనంగా రూ.50లక్షలతో చేపట్టిన కాపు సామాజిక భవనం నిర్మాణం తక్షణమే పూర్తి చేసే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ జక్కంపూడి రాజాలను కలిసి వారి సహాయ సహకారాలు తీసుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా పద్మనాభనగర్ కల్యాణ మండపం ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయులు విగ్రహం ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ఇదిలా వుండగా కొన్ని ప్రాంతాల్లో కులధృవీకరణ పత్రాలు ఇచ్చేందుకు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఈ సమస్య కూడా మంత్రి ముత్తంశెట్టికి నివేదిస్తామన్నారు. దశల వారీగా అన్ని సమస్యలను ఐక్యంగా సమర్పించుకుందామని వీరంతా సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కంపర కోటేశ్వరరావు, నారిపిన్ని సత్తిరాజు, మేడిది రాజశేఖర్, గొంతిన నాగరాజు, కంచిపాటి నాగరాజు, జి.సుబ్రహ్మణ్యం, గేదెల మురళీకృష్ణతో పాటు మూడు వార్డులకు చెందిన కేటీబీ సభ్యులంతా హాజరయ్యారు.

## యానాంలో మళ్లీ ఉధృతంగా పరవళ్లు తొక్కుతున్న వృద్ధ గౌతమి గోదావరి



యానాం : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద అధిక సంఖ్యలో వరద నీరు చేరుకోవడంతో యానం వద్ద వృద్ధ గౌతమి గోదావరి నది మళ్లీ వరద నీటితో ఉద్ధృతంగా ప్రవహిస్తోంది స్థానిక యానాం ఎదుర్లంక బ్రిడ్జి వద్ద పరవళ్లు తొక్కు తున్న గౌతమి గోదావరి నది వరద ప్రవాహం తో యానం ప్రాంతంలోని పలు గ్రామాలకు మళ్లీ వరద నీరు చేరుకుంది రాజీవ్ గాంధీ బీచ్ మార్గంలోని పూర్తిగా వరద నీరు చేరింది. జియంసి బాలయోగి కోలనీ, ఓల్డ్ రాజీవ్ నగర్, తదితర ప్రాంతాల్లో వరద మరింత పెరిగే అవకాశం ఉందని పరిపాలన అధికారి శివరాజ్ మీనా అన్నారు అధికారులను సహాయక చర్యలో అప్రమత్తం చేశారు. సహాయక చర్యల్లో ఆధికారి లు నిమగ్నమయ్యారు.

## బహిరంగ ప్రకటన

మా క్లయింట్ కాకినాడ, వెంకట్‌నగర్, డోర్ నెం: 2-170-4 నివాసి పాటూరి రవికిరణ్ గారి కుమారుడు పాటూరి అఖిల్ సంజాయిషీ ప్రకారం ది.10-08-2019న కాకినాడ, A.D.B. రోడ్డు నుండి అచ్చంపేట జంక్షన్‌కు వెళ్ళుచుండగా మార్గమధ్యలో నా క్లయింట్ తన బ్యాగును పోగొట్టుకున్నారు. అందులో కాకినాడ రమణయ్యపేట గ్రామం ఎల్‌పి నెం.631/1985, సెక్షన్-ఎ, ప్లాట్ నెం:48కు సంబంధించిన డాక్యుమెంట్ నెం: 331/1993గా గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ మరియు ప్లాటు నెం:49కు సంబంధించిన డాక్యుమెంట్ నెం: 175/1993గా గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ పోయినవి.

**ప్లాట్ నెం: 48లో గల 350 చ॥గ॥ల నివేశన స్థలమునకు హద్దులు**
**తూర్పు : నెం.49రు ప్లాటు దాఖలా స్థలం**
**దక్షిణం : నెం.59రు ప్లాటు దాఖలా స్థలం**
**పడమర : నెం.47రు ప్లాటు దాఖలా స్థలం**
**ఉత్తరం : అ॥ 60లు వెడల్పుగల రోడ్డు.**
**ప్లాట్ నెం: 49లో గల 350 చ॥గ॥ల నివేశన స్థలంనకు హద్దులు**
**తూర్పు : నెం.50రు ప్లాటు దాఖలా స్థలం**
**దక్షిణం : నెం.60రు ప్లాటు దాఖలా స్థలం**
**పడమర : నెం.48రు ప్లాటు దాఖలా స్థలం**
**ఉత్తరం : అ॥ 60లు వెడల్పుగల రోడ్డుకు సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్ మరియు చిన్న చిన్న వస్తువులు పోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది వారికి తెలియజేయగలరు.**

ఇట్లు
యనమల రాము,
D.V.S. శ్రీలక్ష్మి
న్యాయవాదులు
సర్పవరం జంక్షన్
కాకినాడ-5
సెల్ నెం: 984844583

**BEFORE THE HONOURABLE SPECIAL JUDICIAL FIRST CLASS (PROH & EXCISE) MAGISTRATE :: VISAKHAPATNAM.**
**C.C.529/2013**

**Between:**
**Buridi Srinivas ...Complainant**
**And**
**Srinivas Mahesh Ponangi ...Accused**
**To,**
**Accused:**
**Srinivas Mahesh Ponangi, Pro: Web Logix Inc G-2, Sarada Towers, FAKER Layout, Ramnagar, Visakhapatnam-03.**

**PROCLAMATION**

Take notice that the above named complainant filed the above case against you for the offence punishable under section 138 & 142 of N.I Act and that the above said Honourable Court was pleased to issue NBW against you and the same is pending for execution and further on 23-07-2019, the Honourable Court was pleased to issue proclamation directing you to attend before the court on or before **23-09-2019 at 10:30 a.m.,** failing which the matter will be proceeded further as per law.

**(By order of the Court)**

Visakhapatnam,
Dt: 17-08-2019

**M.HARI MEHAR**
**Advocate,**
**Vsp-22**
**Ph: 9246625646**

## ముఖ్యమంత్రి రిలీజ్ ఫండ్‌ను అందజేసిన వైసీపీ నాయకులు



అనకాపల్లి : పట్టణంలో మిరియాల కోలనీకి చెందిన ఎన్‌విఎస్ సన్యాశిశెట్టి కి ముఖ్యమంత్రి రిలీజ్ ఫండ్‌ను వైసిపి నాయకులు వైద్యులు డాక్టర్ జి.రామ్మూర్తి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి పలక రవి, శనివారం అందజేసారు. సన్యాశిశెట్టి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్నారు. రెండు కిడ్నీలు దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిడ్నీల మార్పిడి చేయాలని వైద్యులు సూచించారు. ఆయనకు స్తోమత లేకపోవడంతో అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాధ్‌ను ఆశ్రయించారు. అమెరికా ప్రయాణంలో ఉన్నప్పటికీ అమర్‌నాధ్ సానుకూలంగా స్పందించి ఆదారాలు తీసుకుని సిఎం రిలీఫ్ ఫండ్ నుండి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయించారు. 24 గంటలలో చెక్ సన్యాశిశెట్టికి అందింది. ఈసందర్భంగా ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దన్యవాదాలు తెలియజేశారు. సహకరించిన డాక్టర్ రామ్మూర్తికి, వైసిపీ నాయకులు పలక రవికి ఈసందర్భంగా సన్యాసిశెట్టి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ఏపీయుడబ్ల్యూజే 62 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అమలాపురం : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియు డబ్ల్యుజె) 62వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమలాపురం రూరల్ మండలం ఇమ్మిడి వరప్పాడు గ్రామంలోని మధర్ థెరిస్సా వృద్ధాశ్రమం వద్ద ఎపియుడబ్ల్యుజె పతాకాన్ని ముఖ్యఅతిథి ఐజెయు సభ్యులు ఎంఎన్‌వి ప్రసాద్ (బాబి) బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఐజెయు సభ్యులు ఎంఎన్‌వి ప్రసాద్, ఎపియు డబ్ల్యుజె జిల్లా కార్యదర్శి సుంకర ప్రసాద్, అమలాపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నక్కా రోనాల్డ్‌లు వృద్ధాశ్రమంలోని అనాధ వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధుల యోగ క్షేమాలను వారు అడిగి తెలుసుకున్నారు. అలాగే మథర్ థెరిస్సా వృద్ధాశ్రమ నిర్వాహకులు రాపాక విక్టర్‌కు వారు అభినందనలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో పాత్రికేయులు రంబాల నాగ సత్యనారాయణ, చొల్లంగి శేఖర్‌బాబు, కడలి రాజు, ఎం అబ్బాస్, దొమ్మేటి వెంకట్ వరదా సూరిబాబు, చొల్లంగి సత్యప్రసాద్, పిండి శేషు, కడలి సాయిబాబు, మామిడిశెట్టి విష్ణు, కుడుపూడి సుబ్బారావు, హర్ష, ఎం.శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల అమలుకై 20న ధర్నా

## ఆర్టీసీ హైర్‌బస్ వర్కర్స్ యూనియన్ పిలుపు

విశాఖపట్నం : ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దెబస్సు డ్రైవర్లకు కనీస వేతనం రూ.18,000లు పిఎఫ్, ఇఎస్ఐ, లేబర్ వెల్ఫేర్ ఫండ్, ఎంటి డబ్ల్యూ చట్ట ప్రకారం సంక్షేమ చర్యలను అమలుచేయాలని హైర్‌బస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈనెల 20వతేదీన (మంగళవారం) ఉదయం 10 గంటలకు అక్కయ్యపాలెంలో ఉన్న లేబర్ ఆఫీస్ వద్ద ధర్నా జరుగుతుంది.ఈ ధర్నాలో హైర్‌బస్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని యూనియన్ గౌరవాధ్యక్షులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌లు పిలుపునిచ్చారు.

ఆర్టీసీలో గత 10 సంవత్సరాల నుండి పనిచేస్తున్నా కార్మికులకు ఏ విధమైన కార్మిక చట్టాలు, హక్కులు అమలు కావడం లేదన్నారు. అమలు చేయాల్సిన సంస్థ యాజమాన్యం కార్మికుల సమస్యలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అద్దెబస్ డ్రైవర్లపై తీవ్ర పనిభారం పడుతుందని, చాలీ చాలనీ వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితి ఉందన్నారు. పెరుగుతున్న ఇంటి అద్దెలు, పిల్లల ఫీజులు, వైద్య ఖర్చులు, ఇతర నిత్యావసర ధరలు అనుగుణంగా జీతాలు పెరగడం లేదన్నారు. ఆర్టీసీలో సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని అనేకసార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినా యాజమాన్యం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న డ్రైవర్లందర్నీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఒకే సంస్థలో ఒకే పనిచేస్తున్న వారికి 'సమాన పనికి సమాన వేతనం' అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా దీనిని ఆర్టీసీలో అమలు చేయటం లేదు. కనీస వేతనం రూ.18,000లు చెల్లించా లని, పిఎఫ్, ఇఎస్ఐ తక్షణమే అమలు చేయా లని ఇతర డిమాండ్ల సాధనకై కార్మికులంతా అక్కయ్యపాలెం లేబర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రధాన కార్యదర్శి సిహెచ్.కృష్ణ కుమార్, ఆర్‌కెఎస్‌వి. కుమార్ కోరారు.

# దామునాపల్లిలో ప్రకృతి వ్యవసాయంపై

## అవగాహన కార్యక్రమం



కషాయాల తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

చోడవరం : మండలంలోని దామునాపల్లి గ్రామంలో ప్రకృతి సేద్యం పద్దత్తులపై ప్రకృతి సేద్య విభాగం అధికారులు శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాయపురాజుపేట క్లస్టరు పరిధిలో గల మహిళా సంఘాలు, రైతులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కషాయాలు, ద్రావణాలు, ఘనా, జీవామృతాల తయారీపై వివ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కన్నం నాయుడు, రమేష్, సూర్యనారాయణ, ఎన్.ఎఫ్. ఎఫ్ తేజా రమణి, ఎం.సి.ఆర్.పీలు గోపి, తులసి, దుర్గ, రామ అప్పారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత హోమియో వైద్య సేవలు

భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్డు వద్ద కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆదివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి చెప్పారు. ఈ అవకాశాన్ని భీమిలి పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని, ఈ శిభిరం ఉదయం తొమ్మది నుండి ఒంటి గంట వరకు నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు.

# తూర్పుకోస్తా రైల్వే వైద్యుల ఘనత

## ఉచితంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స



పలాస : తూర్పుకోస్తా రైల్వే పరిధిలోని సాధారణ ఆసుపత్రిలో ఉచితంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స చేసి వైద్యులు ఘనత సాధించారు. ఒడిశాకు చెందిన జి.నర్సింగరావు(77) మూడేళ్లుగా మోకాళ్ల నొప్పితో బాధపడుతూ నడిచేందుకు సైతం ఇబ్బంది పడుతుండేవాడు. వైద్యుల బ ృందం చొరవ చూపి ఈ నెల 14న ఆయనకు శస్త్రచికిత్స చేశారు. రైల్వే ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ గోపాల్ చంద్రదాస్ పర్యవేక్షణలో డివిజనల్ వైద్యాధికారి (ఆర్థోపెడిక్) డాక్టర్.భవానీశంకర్ బెహరా, అదనపు మెడికల్ సూపరింటెండెంట్ కె.కె.శనాపతి, సీనియర్ డివిజనల్ వైద్యాధికారి ఎం.మహేశ్‌కుమార్‌లతో కూడిన వైద్యుల బ ృందం గంట 45 నిమిషాలపాటు శస్త్రచికిత్స నిర్వహించారు. నర్సింగరావుని డిశ్చార్జి చేశారు. ఇప్పుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా నడవగలుగుతున్నానని ఆయన తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో దీనికి రూ.2 లక్షలు ఖర్చవుతుందని, అలాంటిది రైల్వే వైద్యాధికారులు ఉచితంగా చేశారన్నారు. వైద్యుల సేవలకు డివిజనల్ రైల్వే మేనేజర్ శశికాంత్ సింగ్ అభినందనలు తెలిపారు.

# అక్టోబర్ 1 నుండి ప్రభుత్వ పరిధిలోకి మద్యం అమ్మకాలు



పెద్దాపురం: అక్టోబరు 1 నుండి మద్యం అమ్మకాలను ప్రభుత్వం ద్వారా అమ్మకాలను నిర్వహించనున్నట్లు పెద్దాపురం ఎక్సైజ్ ఎస్ఐ జె.విజయకుమార్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం స్థానిక దర్గా సెంటరులో గల ఆర్.ఆర్.వైన్సును ఎస్ఐ తనిఖీ నిర్వహించి అక్టోబర్ 1 నుండి మద్యం అమ్మకాలు నిర్వహించబడునని, దానికి తగిన సమాచారం ప్రస్తుతం ఆ షాపులో గల సిబ్బందికి వివరించడం జరుగుచున్నదని ఎస్ఐ విజయ కుమార్ తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ఐతో పాటు ఎక్సైజ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వారోత్సవాలు

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రము అనంతగిరిలో ఏపీయు డబ్ల్యు జె మండల అధ్యక్షుడు చందూ పాట్నాయక్ అధ్యక్షతన, 62వ, వార్షికోత్సవం సందర్భంగా, అనంతగిరి, గర్ల్స్ 2, లో విద్యార్థినీ విద్యార్థులకు అనంతగిరి, ఏపీ యుసమాజక చైతన్యం వ్యాసరచన మీడియా పాత్ర అన్న అంశం పై ,ఏపీ యూ డబ్ల్యూ మండల విలేకరులు యూనియన్, వారి ఆధ్వర్యంలో, గర్ల్స్ పాట శాల,2 విద్యార్థినులు,10, మంది, కొత్తవలస పాఠశాల విద్యార్థులు, 10మంది, గర్ల్స్ 1 పాఠశాల విద్యార్థినులు 10 మంది, మొత్తం కలసి 30, మంది విద్యార్థినీ విద్యార్థులు, వ్యాస రచన, వ్యక్తిత్వ, సామాజిక స్పృహ, సామాజిక చైతన్యం, అన్నదానిపై పరీక్ష నిర్వహించి, అందులో ప్రతి భావంతులను గుర్తించి , 1,ఒకటవ బహుమతి, ఎంగిలి శివ గణేశ్,కు, రెండవ భహుమతి,మీరా జాస్మిన్, తృతీయ బహుమతి జ్యోతి, పరీక్షలో పాల్గొన్న ప్రతీ విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది, విద్యార్థుల కు డిబేట్ పెట్టడం జరిగింది ఇందులో, ఒకటవ బహుమతి, డేనియల్, రెండవ, బహుమతి దీనాశ్రీ ఎంపికయ్యారు, ఈకార్యక్రమంలో అనంతగిరి స్టేషన్ సబ్ ఇనస్పెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ పత్రికలు, పాత్రికేయులు గురించి వివరంగా తెలిపారు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉండాలి అని తెలిపారు ప్రజల సమస్యల్ని ప్రభుత్వం ద ృష్టికి తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూ సూర్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి,ఎల్ బి వెంకట్రావు, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల బాలికల 2, ప్రధానోపాధ్యాయులు ఎల్ బి దయానిధి, కొత్తవలస, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల( బాలురు), ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, రామరాజు పాల్గొన్నారు.

# పూడిమడకలో ఆర్డీవో సీతారామారావు పర్యటన



అచ్యుతాపురం : మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక గ్రామంలో శనివారం అనకాపల్లి ఆర్డీఓ సీతారామారావు పర్యటించారు. ఏపీఐఐసి ప్యాకేజీ అందని మత్స్యకారులకు ప్యాకేజీ అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి సిఐ నారాయణ రావు, తహశీల్దార్ నారయణరావు, ఎస్ఐ లక్ష్మణ రావు , ఆర్ఐ రమణ, మత్స్యకార నాయుకులు వాసుపల్లి శ్రీనివాసరావు, చేపల శ్రీరాములు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# వైద్యులు నడుపుతున్న మెడికల్ షాపులను రద్దుచేయాలి



అనకాపల్లి : రాష్ట్రంలో ఆసుపత్రులలో వైద్యులు కొనసాగిస్తున్న మెడికల్ షాపులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, వైసీపీ నాయకులు కోరిబిల్లి పరి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శనివారం ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రిజిస్టర్ పోస్టులో వినతిపత్రం పంపారు. రాష్ట్రంలో వైద్యులు వారి ఆసుపత్రిలో మెడి కల్ షాపులు ఏర్పాటు చేసి, రోగులను దోచుకుంటు న్నారని, ఆరోపించారు. వైద్యులు రాసిన మందులు వారి మందుల దుఖాణాలలో దొరుకు తాయని మరో చోట దొరకవని చెప్పారు.దీని వలన పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతుందన్నారు. నిరుద్యో గులకు మెడికల్ షాపులు కేటాయించాలన్నారు. అనేక మంది ఫార్మసి చదువుకున్న వారికి షాపులు కేటాయించాలన్నారు. జీవనోపాది కలుగుతుందన్నరు. వైద్యులు దోపిడీని అరికట్టవచ్చునన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, ప్రవేట్ ఆసుపత్రులలో వైద్యులే నిర్వహిస్తున్న మందుల దుఖాణాలను రద్దుచేయాలని ఈసందర్భంగా పరి కోరారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఉద్యమ స్ఫూర్తి కొనసాగించాలని వక్తల పిలుపు

పెద్దాపురం: ఏపీయూడబ్ల్యూజే 62 వసంతాల వేడుకల్లో భాగంగా యూనియన్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని శనివారం డివిజన్, నియోజకవర్గ కేంద్రమైన పెద్దాపురంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీయూ డబ్ల్యూజే పెద్దాపురం నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ యూనియన్ సభ్యులంతా భాగస్వాములై వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని సీనియర్ పాత్రికేయులు, క్లబ్ గౌరవాధ్యక్షులు అడపా వెంకటరావు, ఆర్.వి.రమణమూర్తి (బుల్లియ్య), యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకుర్తి రాంబాబుల సమక్షంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలోని గర్భిణీల వార్డులలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, బేబీ కిట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పి.చంద్రదాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఏరియా ఆసుపత్రి వైద్యులు ఎన్.సుదీప్తి, పి.సునీతలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయుని పాత్ర కీలకమైనదన్నారు. సీనియర్ పాత్రికేయులు వెంకటరావు, బల్లియ్య, రాంబాబులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతంతో పాటు పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ప్రతీ ఒక్క జర్నలిస్టు నడుం బిగించి ఉద్యమస్ఫూర్తిని పెంపొందిం చుకోవాలని వారు పిలుపునిచ్చారు. పాత్రికేయుల సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టి, పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు ఉద్యమస్ఫూర్తి అలవర్చుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం పెద్దాపురం, సామర్లకోట ఆసుపత్రిల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం, బేబీ కిట్లను వైద్యులు, యూనియన్ సభ్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి దేవరకొండ సుధాకర్, కోశాధికారి పెమ్మాది వీరభద్రవర్మ, సభ్యులు బద్ది కుమార్, ఎన్‌పిఎస్.వినాయక్, బిక్కిన వెంకట్, ఇర్దద్ ఆలీ, సూరిబాబు, చవ్వాకుల ఈశ్వరరావు, విక్రమ్‌శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న, సన్నకారు రైతులకు పింఛను పథకం

శ్రీకాకుళం : కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన పేరుతో పింఛను పథకాన్ని ప్రవేశపెట్టినట్టు వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు బి.జి.వి. ప్రసాద్ తెలిపారు. ఈ పథకాన్ని ఆగస్టు 25న ప్రధానమంత్రి ప్రారంభిస్తారన్నారు. ఇది పూర్తిగా స్వచ్ఛంద, సహాయ పథకమన్నారు. 18 నుంచి 40 ఏళ్ల వయసున్న రైతులు అర్హులన్నారు. నమోదు చేసుకున్న రైతులకు 60 ఏళ్లు వయస్సు రాగానే నెలకు రూ.3000 పింఛను అందుతుందన్నారు. రెండు హెక్టార్లలోపు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులు ఈ పథకంలో చేరవచ్చన్నారు. భార్యాభర్తలిద్దరికీ వారి పేరు మీద సొంత భూమి ఉన్నట్టయితే ఇద్దరూ పింఛను పొందే అవకాశం ఉందన్నారు.

రైతుల వయస్సు ఆధారంగా నెలకు రూ.55 నుంచి రూ.200 వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతులు సమీపంలోని మీ-సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందుకు అయ్యే ఖర్చును కేంద్రం భరిస్తుందని ఆయన వివరించారు.

# ఉపాధి కల్పన కార్యాలయానికి నిరుద్యోగుల తాకిడి



శ్రీకాకుళం : నగరంలోని బలగ సమీపానున్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయానికి నిరుద్యోగుల తాకిడి పెరిగింది. గడిచిన కొద్ది రోజులుగా నిరుద్యోగులతో కార్యాలయం సందడిగా కనిపిస్తోందని కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రామ సచివాలయ ఉద్యోగుల ప్రకటనతో నిరుద్యోగుల్లో నూతన ఉత్సాహన్ని నింపింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జూనియర్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ప్రకటన కూడా వచ్చింది. ఈ నేపథ్యంలో రోజుకు మూడు నుంచి నాలుగు వందల వరకు వస్తున్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి యువత వచ్చి తమ విద్యార్హత రిజిస్ట్రేషన్ల కోసం బారులు తీరుతున్నారు. ఈ విషయంపై జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీనివాసరావును వివరణ కోరగా నిరుద్యోగుల కార్యాలయానికి అధిక సంఖ్యలో వచ్చి వివరాలు నమోదు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు ఉపాధి కార్యాలయంలో నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ నెంబరు అవసరం ఉండడంతో వారంతా బారులు తీరుతున్నారని పేర్కొన్నారు.

# ప్రజల వద్దకే ఏషియన్ పెయింట్స్ ఉచిత వైద్య సేవలు



అచ్యుతాపురం : ఏషియన్ పెయింట్స్ నిరోగ్ ఉచిత సంచార వైద్య సేవలు ద్వారా గ్రామాలలో ప్రజల వద్దకే వెళ్ళి ఉచిత వైద్య సేవలు అందిస్తుంది. శనివారం మండలంలో ఉప్పవరం, మల్లవరం, నరేంద్ర పురం గ్రామాలలో ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.

వైద్య శిబిరంలో, బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి అవసర మైన వారికి ఉచితంగా మందులు పంపిణి చేశారు .ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ కో ఆర్డినేటర్ బద్రీనాధ్ మాట్లాడుతూ నెలలో గ్రామానికి ఒక రోజు చొప్పున వచ్చి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు.

వైద్యులు రామప్రసాద్, సునీత, రవీంద్ర, లావణ్య వైద్య సేవలు అందించారు.

ఈ కార్యక్రమంలో పిన్నంరాజు వాసు, పిన్నంరాజు రవీంద్ర రాజు, చిన సత్తిబాబు తదితరులు ఉన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

గాజువాక: నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ వైకాపా కన్వీనర్ మళ్ళ విజయప్రసాద్ పేర్కోన్నారు. శనివారం శ్రీహరిపురం పార్టీకార్యాలయంలో పారిశ్రామిక ప్రాంతంలోని 5వార్డులకు సంబంధించి నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతీ బుధవారం, శనివారం ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్నామని వాటిని ఆయా విభాగాల అధికారులతో సంప్రదించి, వాటిని పరిష్కరించేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కరెంట్, మంచినీరు, రేషన్‌కార్డులు, ఇల్లు, తదితర సమస్యలపై ప్రజలు వినతులను అందజేస్తున్నారని అన్నారు. వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బద్రి, డిఎస్ఎన్, గుండపునాగేశ్వరరావు, వాసు, నరేష్, తౌనంగిరమణి, హరి తదితరులు పాల్గొన్నారు.

## కోపరేటివ్ సోసైటీ సియస్ఆర్ ను తక్షణమే తొలగించాలి

### -సోసైటీ కార్మికుల ప్రతినిధి యన్.వి.రమణ



సింథియా: కాలపరిమితి అయిపోయినా ఇంకా పదివిలో కొనసాగుతున్న హెచ్‌పిసియల్ కోపరేటివ్ సోసైటీ సియస్ఆర్‌ను తక్షణమే తొలగించాలని హెచ్‌పిసియల్ కోపరేటివ్ సోసైటీ కార్మికులు ప్రతినిధి యన్.వి.రమణ డిమాండ్ చేసారు. శనివారం సోసైటీ కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ వైకాపా కన్వీనర్ మళ్ళ విజయప్రసాద్ చొరవచూపాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేసారు. సోసైటీ కార్మికుల ప్రతినిధి యన్.వి.రమణ ఆధ్వర్యంలో సోసైటీ కార్మికులు శ్రీహరిపురంలో వైకాపా కార్యాలయంలో మళ్ళాను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సంధర్బంగా యన్.వి.రమణ మాట్లాడుతూ కోపరేటివ్ స్పెషల్ అధికారిగా కొనసాగుతున్న రాజశేఖర్ కార్మికులకు మద్య చిచ్చుపెట్టి, అన్యాయం చేస్తున్నాడని, సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. పాలకవర్గం కాలపరిమితి అయిపోయి రెండునెలలు గడుస్తున్న ఇంతవరకు ఎన్నికలలు జరిపించకుండా తత్సారం చేస్తున్నాడని, ఈ కుట్రలో డి.సి.ఓ.డిఆర్‌ఓలకు భాగం వుందని ద్వజమెత్తారు. గతంలో సోసైటీ సొమ్ము స్వాహా చేసాడని, అక్రమాలకు పాల్పడిన ఆరోపణలతో విధులనుంచి శాశ్వతంగా తొలగించిన పైడిబాబును తిరిగి సోసైటీ కార్మికునిగా చేర్చేందుకు సి.ఎస్.ఆర్ కుట్రపన్నుతున్నాడని ఆరోపించాడు. లంచాలకు మరిగి తప్పుడు చర్యలకు పాల్పడుతున్నాడని వాపోయారు. ఆడిటింగ్ చేస్తామని సుమారు రూ. 25వేల నగదును కార్మికులనుంచి వసూలు చేసి ఇంతవరకు ఆడిటింగ్ చేయలేదని ఆరోపించారు. కోపరేటివ్ స్పెషల్ ఆఫీసర్‌గా కొనసాగుతున్న రాజశేఖర్ కాలపరిమితి 6నెలల గడువు అయిపోయినా ఇంకా ఆ పదవిలో కొనసాగుతున్నాడని ఇది అత్యంత దారుణమని మండిపడ్డారు. దీనిపై జిల్లాకలెక్టర్, సంబంధిత అధికారులతోపాటు, గుంటూరులోని అధికారులకు కూడా ఫిర్యాదు చేసామని అయినా ఇంతవరకు దీనిపై చర్యలు తీసుకోలేదని ఆవేదనలను వ్యక్తం చేసారు. కార్మికులకు ఇంతఅన్యాయం జరుగుతున్న దృష్ట్యా ఈ సమస్యను పై అధికారులకు, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతూ మళ్ళాకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. దీనిపై మళ్ళా సానుకూలంగా స్పందించారని సమస్యను పరిష్కరించేదుకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రాన్ని అందించినవారిలో సోసైటీ కార్మికులు ఉరుకూటి అప్పారావు, రాంబాబు, వి.రామకృష్ణ, పి.బాపునాయుడు, పి.అప్పారావు తదితరులు వున్నారు.

# గవర్నర్‌కు స్వాగతం పలికిన సమాచారశాఖ డిడి



కాకినాడ: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బి.శ్వభూషణ్ హరిచందన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సమాచారశాఖ ఉపసంచాలకులు ఎం.ఫ్రాన్సిస్ జవహర్‌లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం స్నాతకోత్సవ కార్య క్రమానికి కాకినాడ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను స్థానిక పోలీసు కవాతు మైదానము నందుగల హెలిపాడ్ వద్ద గవర్నర్‌కు సమాచారశాఖ ఉపసంచాలకులు ఎం.ఫ్రాన్సిస్ పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా సాదర స్వాగతం పలికారు.

# రుణమాఫీ భారం నర్సీపట్నంలో 56కోట్ల 18లక్షలు

### అందరికీ చంద్రబాబులా సమానంగా ఇస్తే మంచిదంటున్న మహిళలు

### ఏప్రిల్ నాటికి ఉన్న రుణాలే ఐదు విడతల్లో ఇచ్చేందుకు సన్నాహాలు

నర్సీపట్నం: మహిళా లోకానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన రుణమాఫీ ద్వారా నర్సీపట్నంలో సుమారు 56కోట్ల 18లక్షలు చెల్లించాలని అధికారులు లెక్కలు పంపారు. దీన్ని ఐదు విడతల్లో ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. అనేక మంది నిక్కచ్చిగా రుణాలు చెల్లించే మహిళలకి ఈ మొత్తం చాలా తక్కువ వస్తుంది. గత ముఖ్యమంత్రి చంద్రబాబువలే అందరికీ సమానంగా 10వేలకి బదులు 20వేలు చొప్పున ఇస్తే మంచిదని పలువురు మహిళలు ఆశపడుతున్నారు. ముఖ్యమంత్రి 11.04.2019 నాటికి బ్యాంకుల్లో ఉన్న రుణం మొత్తాన్ని ఐదు విడతల్లో చెల్లించేందుకు ఇప్పటికీ నివేదికలు తయారు చేసుకున్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీల్లో 1240 సంఘాలు 297 గ్రూపులు ఉన్నాయి. 13165 మంది సభ్యులకు గాను 33 కోట్లు చెల్లించాలి. గ్రామీణంలోని 9 పంచాయతీల్లో 632 సంఘాల్లో 7900 మంది సభ్యులకు 23 కోట్ల 18లక్షలు ఐదు విడతల్లో చెల్లించాలి.

ఇప్పటికీ సదరు వివరాలతో బ్యాంకు మేనేజర్, సంఘ అధ్యక్ష, కార్యదర్శులతో సంతకాలు చేయించి నిజనిర్ధారణ చేసేవారు. ఇక మొదట విడత విడుదల చేయడమే తరువాయి. సభ్యులందరికి సమానంగా డబ్బు అకౌంట్‌లో వేసే ప్రక్రియ వలన అందరికీ మేలు జరుగుతుందని కొందరి వాదన. నిజాయితీ పరులకు అన్యాయమేనా అని ప్రశ్న. సవరణ చేసైనా సమానంగా ఇవ్వాలనే మహిళా లోకం కోరికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వీరి ఆకాంక్ష. దీనిపై స్థానిక శాసనసభ్యుడిని కలిసేందుకు కొంత మంది సన్నద్ధమౌతున్నారు.

### ఇతరులకు మనస్తాపం కలిగిస్తే

# చట్టపరమైన శిక్షలు తప్పవు



గాజువాక: ఇతరులకు మనస్తాపం కలిగేలా వ్యవహరిస్తే అది కఠిన కారాగార జైలు శిక్షకు దారి తీస్తుందని,మనస్తాపానికి గురైనవారు ఏదైనా అఘాయిత్యానికి పాల్పడితే దానికి కారకులు కఠిన శిక్షలకు గురి అవుతారని గాజువాక ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.సాధుబాబా పేర్కోన్నారు. శనివారం ఉదయం గాజువాక లోని టి.ఎస్.ఆర్.టి.బి.కె కళాశాలలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని విధ్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విధ్యార్థులు తాము సమాజంలో ఒక భాగమేనని, విధ్యార్థి దశ జీవితంలో అత్యంత ముఖ్యమైనదని గుర్తెరిగి జీవించాలని అన్నారు. ఆదశలో ఎటువంటి చిన్న తప్పుచేయకూడదని విధ్యార్థుల దృష్టిలో చిన్నతప్పుఅయినా అది చట్టం దృష్టిలో పెద్దతప్పుఅని, దానివలన జీవితం దుర్భరం అవుతుందని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ బి.నిర్మల మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రసాదించిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుడదని, తోటివారితో సఖ్యతగా మెలిగి జీవితాన్ని ఉన్నతంగా తీర్చుదిద్దుకోవాలని అన్నారు. గాజువాక బార్ అసోషియోషన్ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి న్యాయవాది సీతామహాలక్ష్మి, కార్యదర్శి రొయ్య విశ్వనాధం, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### మట్టి వినాయకుడి ప్రతిమలతో

# పర్యావరణాన్ని రక్షించండి



భీమునిపట్నం: ప్రతి నెలలో వచ్చే మొదటి మరియు మూడవ శనివారాల్లో నిర్వహించే నో బ్యాగ్ డే కార్యక్రమం విద్యార్థులలో సృజనాత్మక తను వెలికి తీయడమే కాకుండా విన్నూత ఆలోచనలను పదును పెట్టి వారిలో దాగివున్న నూతన ఆలోచనలు వెలుగులోకి వస్తున్నా యని 14 వ వార్డ్ జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల రాయప్పాలెం హెచ్ ఎం రెడ్డిపల్లి అప్పల రాజు అన్నారు. మట్టితో వినాయకుడి బొమ్మలు తయారు చేయడం ద్వారా పర్యావరణాన్ని రక్షించండి కాకుండా చలనాత్మక రంగాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు మొక్కలు నాటడం, నైతిక విలువలు నేర్పించడం , తక్కువ ఖరీదు లతో విలువైన సమాచారం ఇచ్చే వస్తువులు తయారు చేయడం, గణితం ద్వారా తార్కిక విలువలు నేర్పించడం ఆంగ్లంలో వ్యాకరణంపై పట్టు సంపాదించడం, పరిసరాల విజ్ఞానాన్ని మరింతగా అవగాహన పరచడమే ఈ నో బ్యాగ్ డే ముఖ్య ఉదేశ్యం మని అన్నారు.

# ఏబిఎం డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం




నర్సీపట్నం: నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వారి సారధ్యంలో శనివారం ఏబిఎం డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఈ రక్తదాన శిబిరంను కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు ప్రారంభించారు. సుమారు 20 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏబిఎం విద్యార్థుల ఉద్దేశించి రక్తదానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.సత్యనారాయణ, ఎన్.రామకృష్ణ, పైల సత్య నారాయణ, ఎవి.రమణాచారి, అధ్యాపకులు ఎస్.నాగేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 70ఏళ్ళుగా పరిష్కారంకాని కాశ్మీర్ సమస్య 70రోజులలో పరిష్కరించిన ఘనత ప్రధాని మోదీదే




గాజువాక: 70ఏళ్ళుగా పరిష్కారంకాని కాశ్మీర్ సమస్య 70రోజులలో పరిష్కరించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీకే దక్కుతుందని రాజ్యసభసభ్యులు, భాజపానాయకులు సుజనాచౌదరి పేర్కోన్నారు. శనివారం గాజువాక పంతులగారి మేడ సమీపంలో నిర్వహించిన భాజపా శ్రేణుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏపీలో భాజపా బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. భాజపా ప్రభుత్వ విధానాలతో దేశప్రజలు ఆనందంగా ఉన్నారని, ప్రజల సంక్షేమం, అభివృద్దికోసం అనేక పథకాలను భాజపా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వాటిని అర్హులు సద్వినియోగం చేసుకునేవిధంగా కార్యకర్తలు అవగాహన కల్పించాలని కోరారు. ఏపీకి కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయలేదని గుర్తుచేసారు.

పార్టీనాయకులు సభ్యత్వ నమోదును యుద్ధప్రాతిపదికన నిర్వహించాలని పిలపునిచ్చారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికలలో ఎక్కువ సీట్లు గెలిపించి భాజపా జెండాను ఎగుర వేయడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, మాజీ ఎంపీ కంభంపాటి హరిబాబు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, నగర అధ్యక్షుడు నాగేంద్ర, పార్టీ నాయకులు గొర్లె సత్యన్నారాయణ, గోలిశంకరరావు, కృష్ణంరాజు, బాటాశ్రీను, శంకరరావు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపియుడబ్ల్యూజె ఆవిర్భావ దినోత్సవం



మాకవరపాలెం: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 62వ ఆవిర్భావ దినోత్సవాన్ని మాకవరపాలెంలో శనివారం పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ బి.అరుణశ్రీ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతున్న ఏపియుడబ్ల్యూజె ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు చేయడం సంతోషకర విషయమన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

# హెచ్‌పిసియల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




సింథియా: హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ సంస్థ నిధులతో శ్రీగురుదేవ్ ఛారిటబుల్ ట్రస్టు మంగళపాలెం పర్యవేక్షణలో నిరుపేద వికలాంగులకు కృత్రిమ అవయవాల అందించే వైద్యశిభిరాన్ని నిర్వహించారు. మల్కాపురం ప్రకాష్‌నగర్ జీవీయంసీ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఈ శిభిరాన్ని హెచ్‌పిసియల్ సి.జి.యం పి.వీరభద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వైద్యశిభిరంలో పాల్గొన్న వికలాంగులలో కృత్రిమ అవయవాలు అవసరమైనవారిని గుర్తించి వారికొలతలను శ్రీ గురుదేవ్ చారిటబుల్ సంస్థ నిపుణులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌పిసియల్ సిజియం పి.వీరభద్రరావు మాట్లాడుతూ సియస్ఆర్, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఈ వైద్యశిభిరాన్ని చేపట్టామని తెలిపారు. విశాఖపట్నంలో 6ప్రాంతాలలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదవారైన వికలాంగులకు కృత్రిమ అవయవాలను అందజేయడానికి 320మందిని గుర్తించామని, వాటికి సుమారు రూ. 15లక్షల నిధులను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. వారికి త్వరలోనే కృత్రిమ అవయవాలను అందజేయడం జరుగుతుందన్నారు. గురుదేవ్ చారిటబుల్ ట్రస్టీ ఆర్.జగదీష్ మాట్లాడుతూ హెచ్‌పిసియల్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమాలను నిర్వహించడంలో చొరవ చూపుతున్న వికలాంగుడైన శ్రీనివాస్‌ను ఈ సంధర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, వైకాపా నాయకులు డిఎస్ఎన్,హెచ్‌పిసియల్ అధికారులు కాళీ, తదితరులుపాల్గొన్నారు.

# పెంచిన పాలధరను వెంటనే తగ్గించాలి



గాజువాక: విశాఖడైరీ యాజమాన్యం పెంచిన పాలధరను వెంటనే తగ్గించాలని గాజువాక సీపియంపార్టీ డిమాండ్ చేసింది. శనివారం అక్కిరెడ్డిపాలెం వద్దనున్న విశాఖడైరీ వద్ద సిపియం శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా పార్టీనాయకులు జి.సుబ్బారావు మాట్లాడుతూ విశాఖడైరీ యాజమాన్యం పాలధరను రెండు రుపాయాలను పెంచడం సరికాదని అన్నారు. దీనివలన సామాన్యులు ఆర్థికంగా ఇబ్బందులు ఏదుర్కోనవలసి వస్తుందని అన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని విరమించాలని డిమాండ్ చేసారు. నిత్యం 3లక్షల 50వేల లీటర్ల పాలను విశాఖ డైరీ ఉత్పత్తి చేస్తుందని, సంవత్సరానికి సుమారుగా 40నుంచి 50కోట్ల లాభం ఆర్జిస్తుందని అన్నారు. ఇంత ఆదాయం వస్తున్నా ఇంకా పాల ధరను పెంచి సామాన్యుల నడ్డి విరచడం దారుణమని మండిపడ్డారు. పెంచిన పాల ధరను తక్షణమే తగ్గించాలని లేనియెడల పోరాటం ఉదృతం చేస్తామని అన్నారు. ఈ ధర్నాలో పార్టీ నాయకుల గొలగాని అప్పారావు, రమణ, నాగరాజు, లోకేష్, మణి తదితరులు పాల్గొన్నారు.

# మహా మాయాజాలం ...

- పీఎంపాలెం ప్రభుత్వ సర్వే నెంబర్ 5 లో భారీ భూకబ్జా
- ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- లంచాల మత్తులో రెవెన్యూ శాఖ
- మంత్రి అడ్డాలో ఆగని కబ్జాలు
- చక్రం తిప్పుతున్న అధికార పార్టీ నేతలు



మధురవాడ : మధురవాడ ప్రాంతం భూ కబ్జాదారులకు అడ్డగా మారిపోయింది.ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు రాబందుల వెళ్లిపోతున్నారు.కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను అప్పనంగా కబ్జాలు చేసి ఇక్కడ రారాజుల వెలుగుతున్నారు. గత ప్రభుత్వంలో కబ్జాలకు నిలయంగా మరీనామధురవాడ, ఎప్పుడు వైకాపా ప్రభుత్వంలో కూడా అదే జోరు పెరిగింది. వడ్డించిన వాడు మనవాడు అయితే ఎంత దూరంలో కూర్చున్న మనకు రావాల్సింది చేరుతుంది.అదే తీరులో స్థానిక రెవెన్యూ అధికారులు నడుస్తున్నారు.కబ్జాదారులకు కొమ్ముకస్తూ భారీగా లంచాలు దిగమింగి ప్రభుత్వ భూములను కబ్జాదారుల కు ధారాదత్తం చేస్తున్నారు.చినగదిలి మండల రెవెన్యూ కార్యాలయంలో భూ కబ్జాల పై ఫిర్యాదు చేసిన పట్టించుకునే దాఖలాలు లేవు.స్థానిక చోటమోట నేతలు కబ్జాల



ఆగడాలు మళ్లీ మొదలయ్యింది.స్థానిక మంత్రి అండ చూసుకొని కబ్జాల కు భారీ ఎత్తున పాల్పడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చినగదిలి రెవెన్యూ అధికారులు సామాన్య బతుకు నీడ కోసం తలదాచుకోవడానికి ఎక్కడైనా చిన్న పాకలు వేసుకొంటే ఆగమేఘాల మీద వాలిపోయే కూల్చేసి ల్యాండ్ గ్రబ్బింగ్ కేసు నమోదు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న రెవిన్యూ అధికారులు.అధికార పార్టీకి చెందిన నేతలు విష్యంలో మినవేసాలు లెక్కిస్తున్నారు, వారు రాజకీయ అర్ధ అంగ అంగ బలం ముందు జీ వుజూర్ అంటున్నారు గతంలో వుడా మాస్టర్ ప్లాన్ రోడ్ గ వున్నా జీవీఎంసీ 4 వ వార్డ్ పరిధి కంబాలకొండ అటవీ ప్రాంతం అనుకొని వున్నా 80 అడుగుల రోడ్ ను కాసులకు మరిగిన అక్రమార్కులు భూ అక్రమాలకు తెగబడుతున్నారు, అధికారులకు ఆక్రమణలో వాటాలు ముట్టచెప్పడంతో అధికారులు కూడా ఆక్రమణుల పై చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు,ప్రభుత్వ భూములను ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా చెర్యలు చేపట్టాల్సిన రెవెన్యూ, జీవీఎంసీ,విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల రోజు రోజు కు మధురవాడ ప్రభుత్వ భూములు అక్రమణులు పెరిగిపోతున్నాయి కాలి ప్రభుత్వ భూముల పై కబ్జా దారులు విరుచుకుపడుతున్నారు. ఆ భూముల వివరాలు తెలుసుకొన్న వెంటనే అక్కడ గెద్దల్లా వాలిపోతున్నారు ఆ ఆ భూములకు సంబందించిన పూర్తి వివరాలు తెలుసుకొన్న వెంటనే రాత్రికి రాత్రే అక్కడ పాగా వేస్తున్నారు ఇలా వుడా మాస్టర్ ప్లాన్ రోడ్డును కబ్జా చేసి రేకుల షెడ్లను నిర్మించారు ఇలా వుడా భూములను కబ్జా దార్లు మింగేస్తున్నారు, అధికారుల సహకారంతో రాజకీయ పార్టీల నేతల అండతో ఇష్టానుసారంగా వేవహరిస్తున్నారు, ఇదే తరహాలో కబ్జా దార్లు రెచ్చిపోయి తాజాగా జోన్ వన్ పరిధిలో నాలుగో వార్డు పీఎం పాలెం సర్వే నంబర్ 5 లో కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణ దారులు దర్జాగా కబ్జా చేసేసారు, పీఎం పాలెం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గల ప్రభుత్వ స్థలాన్ని కొంతకాలంగా కబ్జా చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నాలు సాగిస్తున్నారు తాజాగా జీవీఎంసీ రెవెన్యూ అధికారుల అండదండలతో ఆక్రమణ దారులు తమ ఖాతాలో కలిపేసికున్నారు, ప్రభుత్వ స్థలాలు కాజేయడానికి రక రకాల వ్యూహాలతో దూసుకుపోతున్న ఆక్రమణదారుల కు చెక్కు పెట్టాల్సిన అధికారులు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు అనడానికి ఇదే ఉదాహరణ,ఇప్పటికైనా ఉన్నతాధికారులు వీటిపై దృష్టి సారించి అక్రమ నిర్మాణాలు తొలగించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



**ఆక్రమణదారులకు జీవీఎంసీ చేయూత**

వాస్తవానికి నింబంధలన ప్రకారం ఇంటి పన్ను వేయాలంటే ఆ ఇంటికి సంబందించిన ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా లేకుంటే రిజిస్టర్డ్ డాక్యుమెంట్ తప్పనిసరి ఐతే ఈ ఆక్రమణకు ఆ నింబంధలను పాటించకొండ కాసుల మత్తులో లేని ఇంటికి వున్నట్టుగా 2010 నుండి వున్నట్టుగా పన్ను విధించడం పై బారి ముడుపులు అందుకొన్నారు.

అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి ఏది ఏమైనా జీవీఎంసీలో నింబంధనలు ప్రకారం ప్రభుత్వ భూములకు పన్ను విధించే సమయంలో పూర్తి స్థాయిలో పరిశీలించి విధించాల్సిన పన్ను కాసులకు కక్కుర్తిపడి గుడ్డిగా వ్యహరిస్తున్నారు.

**విద్యుత్ శాఖ చేయూత**

విద్యుత్ శాఖ నింబంధలను ప్రకారం ఎవరికైనా విద్యుత్ కనెక్షన్ కావాలంటే సంబందించిన పత్రాలను మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలా వొచ్చిన దరఖాస్తులను సంబంధిత లైన్ మాన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి దరఖాస్తు దారుడు సమర్పించిన పత్రాలను సరిచూసి విద్యుత్ మీటర్ ను మంజూరు చేయాల్సి ఉంటుంది కానీ దాని కి విరుద్ధంగా అక్రమదార్ల కను సన్నల్లో అధికారులు గుడ్డిగా మంజూరు చేసిన చేసిన వైనం ఇది.

# కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి ఘనస్వాగతం



తిరుపతి : తిరుమల శ్రీవారి దర్శనార్థం శనివారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఎయిర్ ఇండియా విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌కి ఘన స్వాగతం లభించింది. ఎం.పి. విజయసాయి రెడ్డి, జాయింట్ కలెక్టర్ మార్కండేయులు, తిరుపతి ఆర్డిఓ కనక నరసారెడ్డి, తిరుపతి అర్బన్ ఎస్.పి.అన్బు రాజన్, అడిషనల్ ఎస్.పి.అనిల్ కుమార్, డిడి ట్రెజరీ గంగాద్రి , ఆంధ్ర బ్యాంక్ జి.ఎం.మురళి కృష్ణ రావు, ఎయిర్ పోర్ట్ టర్మినల్ మేనేజర్ బాబీ, కస్టమ్స్ డి.సి.బాలాజీ, సూపరినెంట్ విజయకుమార్, రేణిగుంట తహసీల్దార్ విజయసింహా రెడ్డి, బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట డిఎస్పీ చంద్రశేఖర్, సిఐ అంజయాదవ్, జిల్లా అధికారులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన కేంద్రమంత్రి తిరుమల బయలుదేరి వెళ్లారు.

# చంద్రబాబు ఇంటికి నోటీసులు

అమరావతి: వరద బాధితులకు తెదేపా నేతలు, కార్యకర్తలు అండగా ఉండాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. సహాయక చర్యల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జులు, ఇతర నేతలు పాల్గొనాలన్నారు. బాధిత ప్రజానీకానికి అందరూ సంఘీభావంగా ఉండాలని సూచించారు. కృష్ణా నది వరదల్లో అనేక మంది నిరాశ్రయులు అయ్యారని, ఇళ్లు నీటమునిగి కట్టుబట్టలతో మిగిలారన్నారు. అలాంటి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనేక జిల్లాల్లో పంటలకు అపార నష్టం వాటిల్లిందన్నారు. పసుపు, కంద, నిమ్మ, అరటి, కూరగాయల తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

చంద్రబాబు ఇంటికి నోటీసులు

కృష్ణానదికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో విజయవాడ కృష్ణా కరకట్ట వెంటఉన్న భవనాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. తాడేపల్లి తహసీల్దార్ శ్రీనివాస్ పేరుతో నోటీసులు జారీ అయ్యాయి. తెదేపా అధినేత చంద్రబాబు అద్దెకు ఉంటున్న నివాసంలో ప్రస్తుతం ఎవ్వరూ లేకపోవడంతో స్థానిక వీఆర్వో ప్రసాద్ నోటీసును గోడకు అంటించారు. వరదల వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందు జాగ్రత్తగా నోటీసులు జారీ చేస్తున్నట్లు తాడేపల్లి తహసీల్దార్ పేర్కొన్నారు. వరదల వల్ల ఇళ్లలోకి నీరు వచ్చే అవకాశమున్నందున సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని నోటీసుల్లో కోరారు.






# ఉత్సాహం ఉరకలెత్తేలా ఫ్రెషర్స్‌డే వేడుకలు



విశాఖసిటీ : సెయింట్‌జోసెఫ్ మహిళా కళాశాలలో అత్యంత ఘనంగా స్టూడెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 61వ ఫ్రెషర్స్‌డే వేడుకలను నిర్వహించారని ప్రిన్సిపాల్ సిస్టర్ డా.పి.డి.షైజీ తెలిపారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రమణీశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా.శేషులత ప్రియ అతిథిగా, ఆఫీస్ మేనేజ్‌మెంట్ అధ్యక్షులు డి.ఎ.రమణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా పాల్గొని దీప ప్రజ్వలన గావించారు. ప్రిన్సిపాల్ తన స్వాగతోపన్యాసంతో కళాశాల సాధిస్తున్న ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల జర్నలిజం విభాగ పత్రికని సాన్‌జోస్ హెరాల్డ్‌ని డా.శేషులత ఆవిష్కరించారు. ముఖ్య అతిథి తన ప్రసంగంలో కళాశాల మహిళా సాధికారిత దిశగా సాధిస్తున్న విజయాలను కొనియాడుతూ అరవై సంవత్సరాల ఘన చరిత్ర గల ఈ కళాశాలలోనే తాను బిఎస్సీ చదువుతున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఎందరో విద్యార్థినులను దేశ, విదేశాలల్లో మంచి ప్రతిష్టాత్మకమైన పదవుల్లో చేర్చిన ఈ కళాశాల సమాజానికి చేస్తున్న సేవ మరపురానిదని డా.రమణీశ్వరి కొనియాడారు. ఈ కళాశాల ఎన్నో బంగారు అవకాశలను అందచేస్తోందని, ప్రతి ఒక్క విద్యార్థికి లక్ష్యసాధనలో ముందంజ వేస్తూ అవకాశాల్ని అందిపుచ్చుకోవాలని ఆమె కోరారు. ఎంత ఎదిగి ఉన్నత స్థాయిని చేరినా తమ మమ్మల్ని మరిచిపోకుండా, కళాశాలని గుర్తు పెట్టుకోవాలని, జూనియర్స్‌కి ఆదర్శంగా వుండాలని ఆమె కోరారు. 'పెర్స్ పెక్టివ్' అనే పత్రికను ఆమె ఆవిష్కరించారు. తరువాత ప్రతిభావంతులైన విద్యార్థినులకి ఆమె బహుమతులు, నగదు పురస్కారాలు అందజేశారు. పిమ్మట సాంస్కృతిక కార్యక్రమం ఆహుతులను విశేషంగా ఆకర్షించింది. విద్యార్థినులు శాస్త్రీయ, విదేశీ నృత్యాలతో, పాటలతో ఉర్రూత లూరించారు. ఈ కార్యక్రమంలో 2వేల మంది విద్యార్థినులు, 200మంది అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, స్టూడెంట్ కౌన్సిల్ సలహాదారులు డా.రమణి, డా.సుధ, డా.సుజాత, డా.హరిణి, సోనీ పాల్గొన్నారని వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ ఇన్‌ఛార్జి డా.పి.కె.జయలక్ష్మి పాల్గొన్నారు.

## సీఎం జగన్ పాలన

# దేశంలోనే రికార్డు



విశాఖ సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 80 రోజుల పాలనలోనే నాలుగు లక్షల ఉద్యోగాలు ఇవ్వడం దేశంలోనే ఒక రికార్డని వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి కొనియాడారు. నవరత్నాల అమలుతో పాటు కీలక బిల్లులు తీసుకురావడంతో విమర్శకుల నుంచి సైతం ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకున్నారని స్పష్టం చేశారు. కృష్ణా బ్యారేజ్ వచ్చిన వరద నీటిపై కూడా చంద్రబాబు, టిడిపి నేతలు రాజకీయం చేయడం దిగజారుడు తనమని ఎద్దేవా చేశారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com